తెలంగాణ రాష్ట్ర విద్యామండలి

ఇంటర్మీడియట్

**ప్రథమ సంవత్సరం**

# అర్థశాస్త్రం

## ప్రాథమిక అభ్యసన దీపిక

## (Basic Learning Material)

విద్యా సంవత్సరం: 2021-2022



# Telangana State
# Board of Intermediate Education

TSBIE

# ECONOMICS
## (TELUGU MEDIUM)
## First year

# Basic Learning Material

**(Academic Year 2021-22)**

# Coordinating Committee

**Sri Syed Omer Jaleel,** IAS
Commissioner, Intermediate Education &
Secretary, Telangana State Board of Intermediate Education
Hyderabad

**Dr. Md. Abdul Khaliq**
Controller of Examinations
Telangana State Board of Intermediate Education

## Educational Research and Training Wing

**Ramana Rao Vudithyala**
Reader

**Mahendar Kumar Taduri**
Assistant Professor

**Vasundhara Devi Kanjarla**
Assistant Professor

TSBIE

## Prepared By Subject Experts Committee

**Smt.T.Sudha Rani,** M.A.,M.Ed.,M.Phil.

Principal, Government Junior College, Amrabad
Amrabad. Nagarkarnool district.

**Dr.G.Srinivas,** M.A.,M.Phil.,Ph.D.
Junior Lecturer in Economics, GLR New Model Junior College
Uppal, Medchal district.

**Sri.J.Balaiah,** M.A(Eco).,M.Phil.,M.A(Eng),.B.Ed.,A.P.SET
Junior Lecturer in Economics, Government Junior College, Medchal,
Medchal –Malkajgiri district.

**Dr.S.Karimulla,** M.A.,M.Phil.,Ph.D.
Junior Lecturer in Economics, Government Junior College
Sitaphalmandi, Secunderabad, Hyderabad.

# PREFACE

The ongoing Global Pandemic Covid-19 that has engulfed the entire world has changed every sphere of our life. Education, of course is not an exception. In the absence of Physical Classroom Teaching, Department of Intermediate Education Telangana has successfully engaged the students and imparted education through TV lessons. In the back drop of the unprecedented situation due to the pandemic TSBIE has reduced the burden of curriculum load by considering only 70% syllabus for class room instruction as well as for the forthcoming Intermediate Examinations. It has also increased the choice of questions in the examination pattern for the convenience of the students.

To cope up with exam fear and stress and to prepare the students for annual exams in such a short span of time , TSBIE has prepared “Basic Learning Material” that serves as a primer for the students to face the examinations confidently. It must be noted here that, the Learning Material is not comprehensive and can never substitute the Textbook. At most it gives guidance as to how the students should include the essential steps in their answers and build upon them. I wish you to utilize the Basic Learning Material after you have thoroughly gone through the Text Book so that it may enable you to reinforce the concepts that you have learnt from the Textbook and Teachers. I appreciate ERTW Team, Subject Experts, who have involved day in and out to come out with the, Basic Learning Material in such a short span of time.

I would appreciate the feedback from all the stake holders for enriching the learning material and making it cent percent error free in all aspects.

The material can also be accessed through our website **www.tsbie.cgg.gov.in.**

**Commissioner & Secretary**
Intermediate Education, Telangana.

TSBIE

## విషయసూచిక

| Unit. | విషయం | Page. No. |
| --- | --- | --- |
| 1. | అర్థశాస్త్ర పరిచయం. | |
| 2 . | వినియోగదారుని ప్రవర్తనా సిద్ధాంతాలు. | |
| 3. | డిమాండ్ విశ్లేషణ. | |
| 4. | ఉత్పత్తి విశ్లేషణ. | |
| 5. | మార్కెట్ విశ్లేషణ. | |
| 6. | పంపిణీ సిద్ధాంతాలు. | |
| 7. | జాతీయాదాయ విశ్లేషణ. | |
| 8. | ఉద్యోగితా సిద్ధాంతాలు మరియు ప్రభుత్వ విత్తం విశ్లేషణ. | |
| 9. | ద్రవ్యం, బాంకింగ్, ద్రవ్యోల్బణం. | |
| 10. | అర్థశాస్త్రంలో ప్రాథమిక గణాంకశాస్త్ర భావనలు. | |

TSBIE

## <u>యూనిట్ -1</u>

## అర్థశాస్త్ర పరిచయం

## Section –B (5 మార్కులు)

**1. అర్థశాస్త్ర కొరత నిర్వచనం గురించి వివరించండి.**

ఈ నిర్వచనాన్ని 1932లో లయొనల్ రాబిన్స్ తన గ్రంథంలో "An Essay on the Nature and Significance of Economic Science" వివరించాడు. మార్షల్ శ్రేయస్సు నిర్వచనాన్ని విమర్శించి రాబిన్స్ అర్థశాస్త్రానికి శాస్త్రీయమైన నిర్వచనాన్ని ఇచ్చాడు. మానవుని అపరిమితమైన కోరికలకు ప్రత్యామ్నాయ ప్రయోజనాలున్న పరిమిత సాధనాలకు ఉండే సంబంధంపట్ల మానవ ప్రవర్తన అధ్యయనమే అర్థశాస్త్రమని రాబిన్స్ నిర్వచించాడు.

**ముఖ్య లక్షణాలు:**

(1) మానవుని కోరికలు అపరిమితం.

(ii) కోరికలను తీర్చుకోవడానికి కావలసిన వనరులు పరిమితం.

(iii) కొరత వనరులకు ప్రత్యామ్నాయ ప్రయోజనలు ఉన్నాయి. కాబట్టి ప్రత్యామ్నాయ ఉపయోగాల మధ్య మానవుడు 'ఎంపిక' చేసుకోవలసి ఉంటుంది.

**రాబిన్స్ నిర్వచనం ప్రాధాన్యత:**

1. రాబిన్స్ నిర్వచనం అనేక విషయాల్లో మెరుగైంది. కొరతపైన ఇది దృష్టిని పెట్టింది. అందుచేత రాబిన్స్ నిర్వచనం విశ్లేషణాత్మకమైంది.

2. ఇది సర్వజనామోదం పొందిన నిర్వచనం. అన్ని రకాల సమాజాలకు (వనరుల కొరత) ఆచరణీయమైంది.

3. రాబిన్స్ నిర్వచనం లక్ష్యాల మధ్య తటస్థంగా ఉంటుంది.

4. నిశ్చయాత్మక శాస్త్రం కావడంవల్ల అర్థశాస్త్రానికి నీతిశాస్త్రంతో పని లేదు.

**విమర్శ:**

(i) రాబిన్స్ మార్షల్ శ్రేయస్సు నిర్వచనాన్ని విమర్శించినప్పటికీ పరోక్షంగా "శ్రేయస్సు' అనే భావనను తన నిర్వచనంలో ప్రవేశపెట్టాడు. కాబట్టి శ్రేయస్సు నిర్వచనం విమర్శలన్నీ దీనికి కూడా వర్తిస్తాయి.

(ii) 'లక్ష్యాలు', 'సాధనాలు' రెంటి మధ్య భేదాలను రాబిన్స్ నిర్వచనం పేర్కొనలేదు. సాధనాల నుంచి లక్ష్యాలను వేరుచేయడం కష్టం.

TSBIE

(iii) అర్థశాస్త్రం లక్ష్యాలకు మధ్య తటస్థంగా ఉండజాలదు అని కొందరు ఆర్థికవేత్తలు విమర్శించారు.

(iv) రాబిన్స్ అర్థశాస్త్రాన్ని ఒక నిశ్చయాత్మక (positive) శాస్త్రంగా పేర్కొన్నాడు. అయితే దీన్ని నిశ్చయాత్మక శాస్త్రంగానేకాక, నిర్ణయాత్మక శాస్త్రంగా అనేకమంది ఆర్థికవేత్తలు పరిగణించారు.

(v) మారుతున్న చలన ఆర్థిక వ్యవస్థలకు రాబిన్స్ నిర్వచనం వర్తించదు.

**2. ప్రయోజనం అంటే ఏమిటి? దాని రకాలు ఏమిటి?**

ఒక నిర్ణీత కాలంలో కోరికను సంతృప్తి పరచగల ఒక వస్తువు సామర్థ్యాన్ని ప్రయోజనం అంటారు. ఇది వ్యక్తిగతమైంది. ప్రయోజనాన్ని నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు.

**1. స్వరూప (ఆకార) ప్రయోజనం (Form Utility):** వస్తువు ఒకానొక రూపంలో ఉన్నప్పుడు మాత్రమే వ్యక్తి కోరికను తీర్చుకోగలడు దానిని స్వరూప ప్రయోజనం లేదా ఆకార ప్రయోజనం అంటారు. ఉదా: కట్టెను కుర్చీ లేదా బల్లగా మార్చటం.

**2. స్థాన ప్రయోజనం (Place Utility) :** స్థానాన్ని మార్చడం ద్వారా ప్రయోజనం కలిగితే దానిని స్థాన ప్రయోజనం అంటారు. ఉదా: కూరగాయలు పొలంలో ఉంటే ప్రయోజనం లేదు. మార్కెట్ కు తీసుకొని వస్తేనే దానికి ప్రయోజనం ఉంటుంది.

**3. కాల ప్రయోజనం (Time Utility):** కాలాన్ని బట్టి కొన్ని వస్తువులకు ప్రయోజనం ఏర్పడుతుంది. వ్యాపారస్తులు వస్తువులను నిల్వ ఉంచి ఎక్కువ డిమాండ్ ఉన్న కాలంలో అమ్ముతారు. ఉదా చలి కాలంలో కాఫీ, టీలు, వేసవి కాలంలో శీతల పానీయాలు .

**4. సేవా ప్రయోజనం (Service Utility):** సేవలు కూడా మానవుని కోరికలను తీర్చగలుగుతాయి. ఉదాహరణకు ఉపాధ్యాయులు, డాక్టర్లు అందించే సేవలు. దీనిని సేవా ప్రయోజనం అంటాం.

**3. కోర్కెల లక్షణాలను విశ్లేషించండి.**

అన్నీ ఆర్థిక కార్యకలాపాలకు కోరికలే మూలం. కోరికలు వ్యక్తుల ఆర్థిక, సామాజిక స్థితిపై ఆధారపడి ఉంటాయి. కోరికల లక్షణాలు:

**1. కోరికలు అనంతాలు :** మానవుని కోరికలు అనంతమైనవి. ఒక కోరిక తీరిన వెంటనే మరొక కోరిక పుడుతుంది. ఈ విధంగా జీవితాంతం కోరికలు ఒకదాని తరువాత మరొకటి ఉద్భవిస్తుంటాయి.

**2. ఏదైనా ఒక కోరికను పూర్తిగా తీర్చుకోవచ్చు:** కోరికలు అపరిమితమైనవి కాబట్టి ఏ ఒక్క కోరికనైనా ఒక నిర్ణీత సమయంలో తీర్చుకోవచ్చు. ఉదా॥ ఒక వ్యక్తికి దాహం కలిగితే ఒక గ్లాసెడు నీరు తాగితే అప్పటికి దాహం తీరుతుంది.

TSBIE

**3. పోటీ:** అపరిమిత కోరికలను సంతృప్తి పరిచే వనరులు పరిమితం. కాబట్టి కోరికలను తీర్చుకోవడానికి ప్రాధాన్యతల క్రమాన్ని రూపొందించుకోవలసి ఉంటుంది.

**4. కోరికలు-పూరకాలు:** ఒక కోరికను తీర్చుకోవాలంటే ఒక రకం కంటే ఎక్కువ రకం వస్తువులు వినియోగించవలసి ఉంటుంది. ఉదా|| రాయాలి అనే కోరిక తీర్చుకోవాలంటే పెన్ , సిరా, కాగితం అవసరం.

**5. ప్రత్యామ్నాయాలు:** ఒక కోరికను దానికి సంబంధించిన వస్తువు ద్వారానే కాకుండా వేరే వస్తువులతో కూడా తీర్చుకోవచ్చు. ఒకరికి ఆకలి వేసినప్పుడు ఆహారం గాని, పండ్లు గాని తీసుకోవచ్చు.

**6. పునరావృతం:** కోరికలు పునరావృతం అవుతుంటాయి. ఒక కోరికను ఒక నిర్ణీత కాలంలో తీర్చుకొన్న తరువాత అదే కోరిక మరల మరొక కాలంలో పుడుతుంది. ఉదాహరణకు ఆహారాన్ని మధ్యాహ్నం తీసుకుంటే, రాత్రికి ఆకలి అనే కోరిక మరల పుడుతుంది.

**7. అలవాట్లు:** కోరికలు అలవాటుగా మారుతాయి. సరదాగా సిగరెట్లు తాగుతూ, దాన్ని నియంత్రించకపోతే, చివరకు అది మానుకోలేని అలవాటుగా మారుతుంది.

**8. కాలాన్ని, ప్రాంతాన్ని, వ్యక్తిని బట్టి కోరికలు మారుతాయి:** కోరికలు చలన స్వభావాన్ని కలిగి ఉంటాయి. కోరికలు మారుతూ ఉంటాయి. కాలానుగుణంగా, ప్రాంతాన్ని, వ్యక్తిని బట్టి మారుతుంటాయి.

సూక్ష్మ అర్థశాస్త్రం

## Section –B (5 మార్కులు)

### 1. సూక్ష్మ అర్థశాస్త్రం అంటే ఏమిటి?

'మైక్రోస్' అనే గ్రీకు పదం నుంచి సూక్ష్మ అర్థశాస్త్రం ఉద్భవించింది. మైక్రోస్ అంటే 'చిన్నది' అని అర్థం. సూక్ష్మ అర్థశాస్త్రాన్ని ధరల సిద్ధాంతం అనికూడా అంటారు. కె. యి. బౌల్డింగ్ (K.E.Boulding) అభిప్రాయంలో 'సూక్ష్మ అర్థశాస్త్రం నిర్ణీత సంస్థలను, నిర్ణీత కుటుంబాలను, వ్యక్తిగత ధరలను, ఆదాయాలను, అధ్యయనం చేస్తుంది. దీనిని మార్షల్ అబివృద్ధి పరిచాడు.

### 2. స్థూల అర్థశాస్త్రం అంటే ఏమిటి?

మాక్రోస్ అనే గ్రీకు పదం నుంచి స్థూల అర్థశాస్త్రం ఉద్భవించింది. 1936లో కీన్స్ రచించిన The General Theory of Employment, Interest and Money (ఉద్యోగితా, వడ్డీ, ద్రవ్యం సాధారణ సిద్ధాంతం) అనే గ్రంథం ద్వారా స్థూల అర్థశాస్త్రం ప్రాచుర్యంలోకి వచ్చింది. స్థూల అర్థశాస్త్రం జాతీయ ఆదాయం, పేదరికం, నిరుద్యోగం వంటి అంశాలను అధ్యయనం చేస్తుంది.

**3. ఉచిత వస్తువులు అంటే ఏమిటి?**

ప్రకృతిలో, ఎలాంటి ధర లేకుండా లభించే వాటిని ఉచిత వస్తువులు **(Free Goods)** అంటారు. వీటి సప్లయ్ పరిమాణం డిమాండ్ కంటే చాలా ఎక్కువగా ఉంటుంది. వీటికి ధర ఉండదు. ఉచిత వస్తువులకు కేవలం ఉపయోగితా విలువ ఉంటుంది ఉదా॥ గాలి, నీరు, సూర్యరశ్మి.

**4. ఆర్థిక వస్తువులు అంటే ఏమిటి?**

మానవ నిర్మితమైన వస్తువును లేదా సేవను ఆర్థిక వస్తువు **(Economic Goods)** అంటారు. వీటి డిమాండ్ కంటే సప్లయ్ ఎప్పుడూ తక్కువగా ఉంటుంది. ఆర్థిక వస్తువులకు ధర వుంటుంది. ఉదాహరణ: పెన్నులు, పుస్తకాలు.

**5. మూలధన వస్తువులు అంటే ఏమిటి?**

ఇతర వస్తువుల ఉత్పత్తిలో ఉపయోగపడే వాటిని మూలధన లేదా పెట్టుబడి వస్తువులు **(Producer or Capital Goods)** అంటారు. ఇవి మానవుని కోరికలను పరోక్షంగా తీరుస్తాయి. ఉదా॥ యంత్రాలు, భవనాలు మొదలైనవి మూలధన వస్తువులు.

**6. ధర అంటే ఏమిటి?**

అర్థశాస్త్రంలో ద్రవ్యం రూపంలో వ్యక్తపరచబడిన వస్తువు లేదా సేవ విలువను ధర (Price)అంటారు. ఒక వస్తువు ఏ రేటులో మార్పిడి చేయబడుతుందో ధర తెలియజేస్తుంది. ఉదా॥ ఒక పెన్ను పది రూపాయలకు మార్పిడి చేయబడితే పెన్ను ధర పది రూపాయలు అవుతుంది.

TSBIE

## యూనిట్ -2

## వినియోగదారుని ప్రవర్తన సిద్ధాంతాలు

## Section –A (10 మార్కులు )

**1.క్షీణోపాంత ప్రయోజన సూత్రాన్ని వివరించి , పరిమితులను, ప్రాధాన్యతను విశదీకరించండి.**

వినియోగానికి సంబందించిన సూత్రాలలో ఈ సిద్ధాంతం మొదటిది. క్షీణోపాంత ప్రయోజన సూత్రాన్ని మొట్టమొదటిసారిగా హెర్మన్ హెరిచ్ గాసెన్ 1854 లో ప్రతిపాదించాడు. అందువల్ల దాన్ని గాసెన్ ప్రథమ సూత్రమని జీవాన్స్ అన్నాడు. కాని అల్ఫ్రెడ్ 'మార్షల్' ఈ సూత్రాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చి శాస్త్రీయంగా విశ్లేషించాడు.

అల్ఫ్రెడ్ మార్షల్ ప్రకారం ఒక వ్యక్తి వద్ద ఉన్న ఏ వస్తువు పరిమాణమైనా పెరిగితే అతనికి సంక్రమించే అదనపు ప్రయోజనం ఆ వస్తువు పరిమాణం పెరిగిన కొద్దీ తగ్గుతుంది.

TSBIE

**ప్రమేయలు:**

1.వినేయోగదారుడు హేతుబద్ధంగా ప్రవర్తిస్తాడు.

2.కార్డినల్ ప్రయోజనం: ప్రయోజనాన్ని సంఖ్యా రూపంలో కొలవవచ్చు.

3. స్వతంత్ర ప్రయోజనం : ఒక వస్తువు ప్రయోజనం దాని పరిమాణం పైన మాత్రమే ఆధారపడుతుంది.

4. ద్రవ్యం ఉపాంత ప్రయోజనం స్థిరంగా ఉంటుంది.

5. సజాతీయ వస్తువులు : వస్తువులు సజాతీయం అంటే అవి పరిమాణంలోను, నాణ్యతలోను ఒకే విధంగా ఉంటాయి.


7. కాల వ్యవధి ఉండదు: వివిధ యూనిట్ల వినియోగం మధ్య కాల వ్యవధి ఉండరాదు.

**పట్టిక వివరణ:**

| వస్తు యూనిట్లు X | మొత్తం ప్రయేజనం | ఉపాంత ప్రయోజనం |
|---|---|---|
| 1 | 40 | 40 |
| 2 | 70 | 30 |
| 3 | 90 | 20 |
| 4 | 100 | 10 |
| 5 | 100 | 0 |
| 6 | 90 | -10 |

పట్టికలో గమనించినపుడు X వస్తువు యూనిట్లను వినియోగదారుడు వినియోగించినపుడు అతనికి లభించే ఉపాంత ప్రయోజనం 5వ యూనిట్ దగ్గర శూన్యమయ్యేవరకు క్షీణిస్తూ తరవాత రుణాత్మకంగా ఉంటుంది. 4వ యూనిటు వస్తువును వాడేంత వరకు మొత్తం ప్రయోజనం క్షీణిస్తున్న రేటులో పెరుగుతుంది. 5దవ వస్తు యూనిట్ వద్ద గరిష్టమై తరువాత క్షీణిస్తుంది.

| **మొత్తం ప్రయోజనానికి, ఉపాంత ప్రయోజనానికి మధ్య గల సంబంధాన్ని మూడు విధాలుగా వివరించడమైంది** |
| --- |
| 1. మొత్తం ప్రయోజనం క్షీణిస్తున్న రేటులో పెరుగుతున్నప్పుడు, ఉపాంత ప్రయోజనం క్షీణిస్తుంది. |
| 2. మొత్తం ప్రయోజనం గరిష్టం అయినప్పుడు, ఉపాంత ప్రయోజనం శూన్యం. |
| 3. మొత్తం ప్రయోజనం క్షీణిస్తున్నప్పుడు, ఉపాంత ప్రయోజనం రుణాత్మకం. |




రేఖా పటంలో x- అక్ష్యం వస్తు పరిమాణాన్ని మరియు Y -అక్ష్యం మొత్తం మరియు ఉపాంత ప్రయోజనాలను సూచిస్తున్నాయి . X వస్తువును 5వ యూనిట్ ఉపయోగించే వరకు TU రేఖ పైకి వెళుతుంది. TU రేఖ క్షీణిస్తున్న రేటులో పెరుగుతుంది. TU క్షీణిస్తున్న రేటులో పెరుగుతున్నందువల్ల ఉపాంత ప్రయోజనం క్రమంగా తగ్గుతూవుంది. క్షీణిస్తున్న ఉపాంత ప్రయోజనాన్ని MUరేఖ చూపిస్తుంది. 5 యూనిట్ల తరువాత ఉపాంత ప్రయోజనం రుణాత్మకంగా ఉంటుంది. అంటే X వస్తువు అదనపు యూనిట్ ను వాడితే ఆప్రయోజనం వస్తుంది. 5వ యూనిట్ దగ్గర వినియోగదారుడు గరిష్ట ప్రయోజనాన్ని పొంది, ఉపాంత ప్రయోజనం శూన్యమయినప్పుడు తరవాత MU రేఖ OX అక్షానికి దిగువన ఉంటుంది.

**పరిమితులు:**

1. హేతుబద్ధ వినియోగదారుడు కానట్టైతే ఈ సూత్రం పనిచేయదు

2 స్వతంత్ర వస్తువులు కాకపోతే ఈ సూత్రం పనిచేయదు.

3. ద్రవ్యం ఉపాంత ప్రయోజనం స్థిరం కానట్టైతే ఈ సూత్రం పనిచేయదు

4. సజాతీయ వస్తువులు కానట్లయితే ఈ సూత్రం పనిచేయదు.

5.వినియోగదారుని ఆదాయం, అభిరుచులు, అలవాట్లు మారితే ఈ సూత్రం వర్తించదు.

**ప్రాముఖ్యత:**

1. క్షీణోపాంత ప్రయోజన సూత్రం డిమాండ్ సూత్రానికి, సమోపాంత ప్రయోజన సూత్రానికి ఆధారం.

2 ఈ సూత్రాన్ని దృష్టిలో ఉంచుకొని ఉత్పత్తిదారులు తమ వస్తువుల డిజైన్లు, విధానాన్ని, ప్యాకింగ్ను మారుస్తుంటారు.

3.ఈ సూత్రం ద్వారా వజ్రం-నీరు వైపరీత్యాన్ని (water-diamond paradox) వివరించవచ్చు.

4. పన్నుల విధానాలను రూపొందించేటప్పుడు ప్రభుత్వానికి ఈ సూత్రం ఉపయోగపడుతుంది.

## Section-B (5 మార్కులు)

**1. ఉదాసీన వక్ర రేఖ అంటే ఏమిటి? దాని ప్రమేయలు ఏమిటి?**

ప్రయోజన విశ్లేషణలో అనేక లోపాలు ఉండటంవల్ల ఆధునిక అర్థశాస్త్రవేత్తలు ఉదాసీన వక్ర రేఖ విశ్లేషణ అనే కొత్త విశ్లేషణను అభివృద్ధి చేశారు. ఈ విశ్లేషణను ఆర్డినల్ ప్రయోజన విశ్లేషణ అంటారు. ఇది వినియోగదారుని ప్రవర్తనను విశ్లేషించడానికి ఉపయోగపడుతుంది . ఫ్రాన్సిస్ ఎడ్వర్త్ (Edgeworth) 1881లో, 1892లో ఇర్వింగ్ ఫిషర్ (Irving Fisher), 1906లో విల్ ఫ్రెడ్ పారిటో (Vilfred Pareto) 1939లో J.R. హిక్స్ ఉదాసీన వక్ర రేఖ విశ్లేషణను అభివృద్ధి చేశారు.

**రెండు వస్తువుల వివిధ సముదాయాలు సమానమైన సంతృప్తినిచ్చే బిందువులను కలిపితే వచ్చేది ఉదాసీన వక్ర రేఖ.**

**ఉదాసీన వక్ర రేఖ విశ్లేషణ ప్రమేయాలు:**

1 .వినియోగదారుడు హేతుబద్ధంగా వ్యవహరిస్తాడు. గరిష్ట సంతృప్తిని పొందటానికి ప్రయత్నిస్తాడు.

2 . రెండు వస్తువుల నమూనా. X, Y అనే రెండు వస్తువులున్నాయి.

3. మార్కెట్లో వస్తువులకున్న ధరలు వినియోగదారునికి తెలుసు.

4.వినియోగదారుని అభిరుచులు, అలవాట్లు, ప్రాధాన్యతలు, ఆదాయం స్థిరంగా ఉంటాయి.

5.Y వస్తువుకు బదులుగా X వస్తువును అధికంగా వినియోగదారుడు కోరుకుంటాడు.

6. వస్తువులను విభజించవచ్చు.

TSBIE

7.వినియోగదారుడు తనకు లభ్యమైన రెండు వస్తువుల వివిధ సముదాయాలను ఒక క్రమ పద్ధతిలో ఏర్పరచుకుంటాడు. ఇదే అభిరుచి తరహా వస్తువుల విషయంలో వినియోగదారుడు ప్రాధాన్యతను, ఉదాసీనతను కలిగి ఉంటాడు.

8. ప్రాధాన్యత, ఉదాసీనత రెండూను సకర్మకం.

**2. ఉదాసీన వక్ర రేఖ భావనను వివరించండి. దాని లక్షణాలను చర్చించండి.**

ప్రయోజన విశ్లేషణలో అనేక లోపాలు ఉండటంవల్ల ఆధునిక అర్థశాస్త్రవేత్తలు ఉదాసీన వక్ర రేఖ విశ్లేషణను అభివృద్ధి చేశారు. ఈ విశ్లేషణను ఆర్డినల్ ప్రయోజన విశ్లేషణ అంటారు. ఇది వినియోగదారుని ప్రవర్తనను విశ్లేషించడానికి ఉపయోగపడుతుంది. ఫ్రాన్సిస్ ఎడ్వర్త్ (Edgeworth) 1881లో, 1892లో ఇర్వింగ్ ఫిషర్ (Irving Fisher), 1906లో విల్ ఫ్రెడ్ పారిటో (Vilfred Pareto) 1939లో J.R. హిక్స్ ఉదాసీన వక్ర రేఖ విశ్లేషణను అభివృద్ధి చేశారు.

**రెండు వస్తువుల వివిధ సముదాయాలు సమానమైన సంతృప్తినిచ్చే బిందువులను కలిపితే వచ్చేది ఉదాసీన వక్ర రేఖ.**

**ఉదాసీన వక్ర రేఖల లక్షణాలు:**

1.ఉదాసీన వక్ర రేఖ ఎడమ నుంచి కుడికి కిందికి వాలుతుంది. సముదాయంలోని ఒక వస్తువు పరిమాణాన్ని పెంచితే మరొక వస్తువు పరిమాణం తగ్గుతుంది.

2.ఉదాసీన వక్ర రేఖలు మూల బిందువుకు కుంభాకారంగా ఉంటాయి.

3. ఉదాసీన వక్ర రేఖలు ఎప్పుడూ పరస్పరం ఖండించుకోవు : ఒకవేళ రెండు ఉదాసీన వక్ర రేఖలు ఖండించుకొంటే ఒక ఉదాసీన వక్ర రేఖ రెండు స్థాయిల సంతృప్తిని చూపిస్తుంది. ఇది సరికాదు.

4. దిగవ ఉదాసీన వక్ర రేఖ కంటే ఎగువ ఉదాసీన వక్ర రేఖ అధిక సంతృప్తినిస్తుంది. అంటే ఒక ఉదాసీన రేఖకు కుడి వైపున ఉండే ఉదాసీన వక్ర రేఖ అధిక సంతృప్తిని తెలుపుతుంది.

## Section-C (2 మార్కులు)


**1. కార్డినల్ ప్రయోజనం భావనను వివరించండి.**

కార్డినల్ ప్రయోజనం ప్రకారం ప్రయోజనాన్ని యుటిల్స్ (utils) అనే యూనిట్లలో కొలవడం జరుగుతుంది. కార్డినల్ ప్రయోజన భావనను అనుసరించి ఒక వస్తువును ఉపయోగించినప్పుడు పొందే ప్రయోజనాన్ని సంఖ్యా రూపంలో అంటే 1,2,3,4 అని చెప్పవచ్చు. ఆల్ఫ్రెడ్ మార్షల్ ఈ పద్ధతిని అనుసరించాడు.

TSBIE

**2. ధర రేఖ / బడ్జెట్ రేఖ అంటే ఏమిటి?**

ధర రేఖ లేదా బడ్జెట్ రేఖ వినియోగదారుడు కొనుగోలు చేయగలిగిన రెండు వస్తువుల వివిధ సముదాయాలను తెలియజేస్తుంది. రెండు వస్తువుల సముదాయాలలో ఏది పొందగలడో రెండు అంశాలు నిర్ణయిస్తాయి. అవి: (i) వినియోగదారుని ద్రవ్య ఆదాయం, (ii) రెండు వస్తువుల ధరలు.




**3. అభిరుచి తరహా అంటే ఏమిటి?**

వస్తువులను కొనడంలో వినియోగదారునికి ఉపయోగపడుతుంది. ఉదాసీన వక్ర రేఖ విశ్లేషణలో వినియోగదారుని ప్రవర్తనను తెలియజేస్తుంది. వినియోగదారుడు రెండు వస్తువుల వివిధ సముదాయాలను తనకు నచ్చిన విధంగా ఒక క్రమ పద్ధతిలో ఏర్పరుచుకుంటాడు. వస్తువుల విషయంలో వినియోగదారుడు ప్రాధాన్యతను కలిగి వుంటాడు.


**4. ప్రతిస్థాపనోపాంత రేటును వివరించండి.**

ఉదాసీన వక్ర రేఖ విశ్లేషణలో ప్రతిస్థాపనోపాంత రేటు భావన అత్యంత ప్రధానమైంది. ఒక వస్తువుకు బదులుగా మరొక వస్తువును మార్చుకొనే రేటును ప్రతిస్థాపనోపాంత రేటు అంటారు.

$$\text{ప్రతిస్థాపనోపాంత రేటు (MRS) } x,y = \frac{\Delta Y \text{ (Y వస్తువు వినియోగంలో మార్పు)}}{\Delta X \text{ (X వస్తువు వినియోగంలో మార్పు)}}$$

**5. ఉదాసీనత పటం గీయండి.**

వివిధ సంతృప్తి స్థాయిలను తెలిపే ఉదాసీనతా వక్రరేఖల సముదాయాన్ని 'ఉదాసీనతా పటం' అంటారు.




పటం – 2.3 : ఉదాసీనత పటం

TSBIE

## Unit-3
## డిమాండ్ విశ్లేషన

### Section-B (5 మార్కులు)

### 1. డిమాండ్ను నిర్ణయించే కారకాలు ఏమిటి?

**డిమాండు నిర్ణయించే అంశాలు ఈ క్రింద వివరించడం జరిగింది.**

**1. వస్తువు ధర**: ఒక వస్తువు డిమాండ్ ప్రధానంగా ఆ వస్తువు ధరపై ఆధారపడి ఉంటుంది. ఇతర కారకాలలో మార్పు లేకుండా ఉంటే ఒక వస్తువు ధర పెరిగితే డిమాండ్ తగ్గుతుంది, ధర తగ్గితే డిమాండ్ పెరుగుతుంది. అంటే ఒక వస్తువు ధర్మ, ఆ వస్తువు డిమాండ్ మధ్య విలోమ సంబంధం ఉంటుంది.

**2. ప్రత్యామ్నాయ పూరక వస్తువుల ధరలు**: ప్రత్యామ్నాయ వస్తువుల ధరలు ఒక వస్తువు డిమాండ్ ను ప్రభావితం చేస్తాయి. కాఫీ, టీ సమీప ప్రత్యామ్నాయాలు. ఇలాంటి వస్తువుల విషయంలో ఒక వస్తువు ధర పెరిగితే మరొక - వస్తువు డిమాండ్ పెరుగుతుంది. **పూరక వస్తువుల ధరలు:** పూరక వస్తువుల విషయంలో ఒక వస్తువు ధర తగ్గితే మరొక వస్తువుకు డిమాండ్ పెరుగుతుంది. వాహనాలు, డీజిల్ పూరక వస్తువులు. వీటి విషయంలో ధర, డిమాండ్ రుణాత్మక సంబంధం కలిగి వుంటుంది.

**3. వినియోగదారుని ఆదాయం**: ఇతర అంశాలలో మార్పు లేకుండా ఉండి ఆదాయం పెరిగితే సాధారణ వస్తువులు డిమాండ్ పెరుగుతుంది. కానీ నాసి రకం వస్తువుల విషయంలో ఆదాయం పెరిగితే డిమాండ్ తగ్గుతుంది..

**4. వినియోగదారుని అభిరుచులు, ప్రాధాన్యతలు:** వినియోగదారులందరి అభిరుచులు, ప్రాధాన్యతలు మొదలైనవి ఒకే విధంగా ఉండవు. ఇవి వ్యక్తికీ వ్యక్తికీ మారడంతోపాటు స్థిరంగా కూడా ఉండవు. ఉదాహరణకు, ఫ్యాషన్ మార్పులవల్ల ట్రౌజర్లకు డిమాండ్ పెరిగి ధోవతులకు డిమాండ్ తగ్గును. వ్యాపార ప్రకటనలు కూడా ఒక వస్తువు డిమాండ్ ను ప్రభావితం చేస్తాయి.

**5. జనాభా** : జనాభా పరిమాణం కూడా దేశంలోని వస్తువుల డిమాండ్ పరిమాణాన్ని నిర్ణయిస్తుంది. ఉదాహరణకు, జనాభా పెరిగితే ఆహార ధాన్యాలు, వస్త్రాలు, గృహాలు మొదలైన వాటికి డిమాండ్ పెరుగుతుంది.

**6. సాంకేతికపరమైన మార్పులు**: సాంకేతిక విజ్ఞాన పురోగతివల్ల నూతన వస్తువులు సృష్టించబడతాయి. ఫలితంగా పాత వస్తువులకు ప్రత్యామ్నాయంగా నూతన వస్తువులకు డిమాండ్ పెరుగుతుంది. ఉదాహరణకు ల్యాండ్ ఫోన్లకు ప్రత్యామ్నాయంగా సెల్ ఫోన్లకు డిమాండ్ పెరగడం మనం గమనిస్తున్నాం.

**7. వాతావరణంలో మార్పులు** :వాతావరణంలోని మార్పులు కొన్ని వస్తువుల డిమాండ్ను ప్రభావితం చేస్తాయి. ఉదాహరణకు, శీతల పానీయాలు, నూలు వస్త్రాలు, ఏయిర్ కండిషనర్లు మొదలైన వస్తువులకు వేసవి కాలంలో డిమాండ్. పెరుగుతుంది. చలి కాలంలో ఉన్న వస్త్రాలకు డిమాండ్ పెరుగుతుంది.

**2. డిమాండ్ సూత్రానికి మినహాయింపులను విపులీకరించండి.**

**డిమాండ్ సూత్రానికి గల మినహాయింపులు :**

**(a) గిఫెన్ వైపరీత్యం** : సర్ రాబర్ట్ గిఫెన్ 19 వ శతాబ్దంలో ఇంగ్లాండ్లోని శ్రామికులు ధర పెరగని మాంసం వినియోగాన్ని తగ్గించి ధర పెరిగిన రొట్టెను ఎక్కువగా కొనడాన్ని గమనించాడు. ఇంగ్లాండ్లో తక్కువ ఆదాయ వర్గాలవారు మాంసం ధర స్థిరంగా ఉండి రొట్టె ధర పెరిగినప్పుడు మాంసానికి బదులుగా రొట్టెను ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయడాన్ని గిఫెన్ పరిశీలించాడు. రొట్టె అత్యంత ఆవశ్యకమైంది. కాబట్టి దాని ధర పెరిగితే దానినే ఎక్కువ కొనుగోలు చేస్తారు. అంటే సాధారణ ప్రజలు నాసి రకం వస్తువుల ధరలు పెరిగితే వాటినే కొనుగోలు చేస్తారు. వీటినే గిఫెన్ వస్తువులు అంటారు. ఇది డిమాండ్ సూత్రానికి విరుద్ధం.

**(b) వెబ్లెస్ ప్రభావం (గౌరవ సూచిక వస్తువులు Prestigious Goods):** వెబ్లెన్ గౌరవ సూచిక వస్తువుల విషయంలో డిమాండ్ సూత్రం పనిచేయదని తెలిపాడు. ధనవంతులు గౌరవ సూచిక వస్తువులైన వజ్రాలు, విలువైన లోహాలు, ఖరీదయిన ఫర్నీచర్ మొదలైనవి. కలిగి ఉండటాన్ని సాంఘిక హోదాగా భావిస్తారు. అందువల్ల ధనవంతులు వీటి ధర ఎక్కువగా ఉన్నప్పుడు హోదా పెరుగుతుందని భావించి ఎక్కువగా కొనుగోలు చేస్తారు. ఇది డిమాండ్ సూత్రానికి విరుద్ధం. ఈ వస్తువుల ధరలు తగ్గితే మధ్య తరగతి వారు, బీదవాళ్ళు కూడా కొంటారు. కాని ధనికులు ఈ వస్తువులకు ప్రత్యేక హోదా లేనందున వాటిని కొనడాన్ని ఆపుతారు.

**(c) అంచనా వ్యాపారం** : అంచనా వ్యాపారస్తులు వస్తువుల ధరలు పెరుగుతూ ఉంటే భవిష్యత్తులో ఇంకా పెరుగుతాయని భావించి ఆ వస్తువులను ఎక్కువగా కొనుగోలు చేస్తారు. ఈ విధంగా ధర పెరిగితే దానితోపాటు డిమాండ్ తగ్గదు. ఈ పరిస్థితి డిమాండ్ సూత్రానికి విరుద్ధం. ఉదాహరణకు, స్టాక్స్, కంపెనీ షేర్లు,

**(d) భ్రాంతి (Illusion):** కొంత మంది వినియోగదారులు కొన్ని సార్లు ఎక్కువ ధర కలిగి ఉన్న వస్తువులు ఎక్కువ నాణ్యతతో కూడి ఉంటాయన్న భ్రాంతిలో ఉంటారు. అందువల్ల ధర ఎక్కువగా ఉన్నప్పుడు ఆ వస్తువును ఎక్కువగా కొనుగోలు చేస్తారు. ధర తగ్గినప్పుడు నాణ్యత లోపించిందన్న భ్రాంతితో తక్కువగా కొనుగోలు చేస్తారు. అయితే మధ్య తరగతి వారు ఈ వస్తువులను ఎక్కువగా కోరుకొంటారు.

**3.డిమాండు రేఖ రుణాత్మక వాలుకు గల కారణాలను విపులీకరించండి.**

**డిమాండ్ రేఖ ఎడమ నుంచి కుడికి కిందికి వాలి ఉండటానికి కింది కారణాలు ఉంటాయని చెప్పవచ్చు.**

**(1) క్షీణోపాంత ప్రయోజన సూత్రం :** క్షీణోపాంత ప్రయోజన సూత్రం ప్రకారం ఒక వస్తువు వినియోగాన్ని పెంచుతూపోతే దాని అదనపు ప్రయోజనం క్షీణిస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఒక వస్తువును ఎక్కువగా కొనుగోలు చేస్తే ఉపాంత ప్రయోజనం తగ్గడంవల్ల వినియోగదారుడు తక్కువ ధర ఇవ్వడానికి సిద్ధపడతాడు. అందువల్ల డిమాండ్ రేఖ ఎడమ నుంచి కుడికి కిందికి వాలి ఉంటుంది.

TSBIE

**(2) ఆదాయ ప్రభావం :** మిగతా పరిస్థితులు మారకుండా ఉండి ఒక వస్తువు ధర తగ్గితే వినియోగదారుని వాస్తవిక ఆదాయం పెరుగుతుంది. ఈ వాస్తవిక ఆదాయాన్ని ఉపయోగించి వినియోగదారుడు ఆ వస్తువును ఇదివరకు కొంటున్న పరిమాణం కంటే ఎక్కువగా కొనుగోలు చేస్తాడు. అందువల్ల ధర తగ్గితే డిమాండ్ పెరగటం జరుగుతుంది. అలాగే ధర పెరిగితే ఆ వస్తువు డిమాండ్ తగ్గుతుంది..

**(3) ప్రత్యామ్నాయ ప్రభావం :** ప్రత్యామ్నాయ వస్తువుల విషయంలో ఒక వస్తువు ధర తగ్గి మరొక వస్తువు ధర స్థిరంగా ఉంటే, ధర తగ్గిన వస్తువును ప్రత్యామ్నాయం చేస్తారు. ఉదాహరణకు, కోల్గేట్ పేస్టు ధర పెరిగి క్లోజప్ పేస్టు ధర స్థిరంగా ఉంటే వినియోగదార్లు కోల్గేట్ కు ప్రత్యామ్నాయంగా క్లోజపు పేస్టు కొనుగోలు చేస్తారు.

**(4) వస్తువుకున్న బహుళ ఉపయోగాలు:** పాలు, బొగ్గు, విద్యుచ్ఛక్తిలాంటి కొన్ని వస్తువులకు బహుళ ఉపయోగాలుంటాయి. ఈ వస్తువులకు ధర తగ్గితే డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఆ వస్తువులకు ధర పెరిగితే అతి ముఖ్యమైన వినియోగానికి మాత్రమే వాడుకోవడం జరుగుతుంది. అందువల్ల బహుళ ఉపయోగాలున్న వస్తువులకు ధర తగ్గితే డిమాండ్ పెరుగుతుంది.

**(5) పాత, నూతన కొనుగోలుదార్లు:** ఒక వస్తువు ధర తగ్గగానే ముందు నుంచి ఆ వస్తువును కొనుగోలు చేస్తున్న పాత వినియోగదార్ల వాస్తవిక ఆదాయం పెరిగి ఎక్కువగా కొనుగోలు చేస్తారు. అంతేకాకుండా ఒక వస్తువు ధర తగ్గినప్పుడు ఆకర్షితులైన కొత్త వినియోగదార్లు (ఇదివరకు ధర ఎక్కువగా ఉన్నప్పుడు కొనలేని వాళ్ళు) ఆ వస్తువును ఎక్కువగా కొనుగోలు చేస్తారు. అందువల్ల ధర తగ్గినప్పుడు వస్తువుకు డిమాండ్ పెరుగుతుంది. అందువల్ల డిమాండ్ రేఖ ఎడమనుంచి కుడికి కిందికి వాలుతుంది.

**4. డిమాండ్ వ్యాకోచత్వం అంటే ఏమిటి?**

ధరలోని మార్పుకు ప్రతిస్పందనగా డిమాండులో ఏమేరకు మార్పు వస్తుందనేది ధర డిమాండు వ్యాకోచత్వం తెలియజేస్తుంది. ధర డిమాండ్ వ్యాకోచత్వం అనే భావనను ఆల్ఫ్రెడ్ మార్షల్ అనే ఆర్థికవేత్త అభివృద్ధి పరిచాడు. ఒక వస్తువు ధరలో వచ్చే అనుపాతపు మార్పు డిమాండ్లో వచ్చే అనుపాతపు మార్పు ఎంత ఉంటుందో ధర డిమాండ్ వ్యాకోచత్వ భావన తెలియజేస్తుంది.

$$\text{ధర డిమా వ్యాకోచత్వం} = \frac{\text{డిమాండ్లో వచ్చే అనుపాతపు మార్పు}}{\text{ధర అనుపాతపు మార్పు}}$$

## Section-C (2 మార్కులు)

**1. వైయక్తిక డిమాండ్ పట్టిక తయారు చేయండి.**

వైయక్తిక డిమాండ్ పట్టిక మార్కెట్లోని వివిధ ధరల వద్ద ఒక వినియోగదారుడు కొనుగోలు చేసే వస్తువు పరిమాణాలను తెలియజేస్తుంది.

**వైయక్తిక డిమాండ్ పట్టిక.**


| ఆపిల్స్ ధర రూ | డిమాండ్ పరిమాణం |
|---|---|
| 50 | 5 |
| 40 | 10 |
| 30 | 15 |
| 20 | 20 |
| 10 | 25 |

**2. 'గిఫెన్ వైపరీత్యం' భావనను వివరించండి.**

సర్ రాబర్ట్ గిఫెన్ 19 వ శతాబ్దంలో ఇంగ్లాండ్లోని శ్రామికులు ధర పెరగని మాంసం వినియోగాన్ని తగ్గించి ధర పెరిగిన రొట్టెను ఎక్కువగా కొనడాన్ని గమనించాడు. ఇంగ్లాండ్లో తక్కువ ఆదాయ వర్గాలవారు మాంసం ధర స్థిరంగా ఉండి రొట్టె ధర పెరిగినప్పుడు మాంసానికి బదులుగా రొట్టెను ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేయడాన్ని గిఫెన్ పరిశీలించాడు. రొట్టె అంత్యంత ఆవశ్యకమైంది. కాబట్టి దాని ధర పెరిగితే దానినే ఎక్కువ కొనుగోలు చేస్తారు. అంటే సాధారణ ప్రజలు నాసి రకం వస్తువుల ధరలు పెరిగితే వాటినే కొనుగోలు చేస్తారు. వీటినే గిఫెన్ వస్తువులు అంటారు. ఇది డిమాండ్ సూత్రానికి విరుద్ధం.


**3. ప్రత్యామ్నాయ వస్తువులను వివరించండి.**

ఒకే కోర్కెను తీర్చగల వివిధ వస్తువులను ప్రత్యామ్నాయ వస్తువులు అంటారు. ఉదాహరణకు, టీ కాఫీ, ప్రత్యామ్నాయ వస్తువులు. ఇలాంటి వస్తువుల విషయంలో ఒక వస్తువు ధర పెరిగితే మరొక - వస్తువు డిమాండ్ పెరుగుతుంది. ఈ వస్తువుల డిమాండ్ రేఖ ఎడమ నుంచి కుడికి పైకి వెళ్తుంది.





**4. మేలు రకం వస్తువులను నిర్వచించండి.**

వీటిని సాధారణ వస్తువులు అని కూడా పిలుస్తారు. ఆదాయం పెరిగితే మేలు రకం వస్తువుల డిమాండ్ పెరుగుతుంది. ఆదాయానికి డిమాండ్ మధ్య ధనాత్మక సంబంధం ఉంటుంది. కాబట్టి ఆదాయ డిమాండ్ రేఖ ధనాత్మక వాలును కలిగి ఎడమ నుంచి కుడికి పైకి వెళ్తుంది.




**5. నాసిరకం వస్తువులను నిర్వచించండి.**

వినియోగ దార్ల ఆదాయం పెరిగితే నాసి రకం వస్తువులకు డిమాండ్ తగ్గుతుంది. ఈ వస్తువుల విషయంలో ఆదాయానికి, డిమాండుకు మధ్య విలోమ సంబంధం ఉంటుంది. ఆదాయం డిమాండ్ రేఖ ఋణాత్మక వాలును కలిగి ఎడమ నుంచి కుడికి కిందికి వాలుతుంది.




## Unit-4
## ఉత్పత్తి విశ్లేషణ

### Section-A (10 మార్కులు)

**1. చరానుపాతాల సూత్రాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించండి.**

చరానుపాతాల సూత్రాన్ని 19వ శతాబ్దానికి చెందిన ఆర్థికవేత్తలు డేవిడ్ రికార్డో, అల్ఫ్రెడ్ మార్షల్ అభివృద్ధి చేశారు. తరువాత కాలంలో దీనిని J.G. స్టిగ్లర్, F. బెన్హమ్, పాల్ ఏ. శామ్యూల్సన్ అభివృద్ధి పరచారు. ఈ సూత్రం ప్రకారం స్వల్పకాలంలో స్థిర ఉత్పత్తి కారకాలను మార్చకుండా కేవలం చర ఉత్పత్తి కారకాన్ని పెంచుతున్నట్లయితే మొదట మొత్తం ఉత్పత్తి పెరుగుతున్న రేటులో పెరిగి, తరవాత తగ్గుతున్న రేటులో పెరిగి తుదకు క్షీణిస్తుంది. ఈ సూత్రాన్ని క్షీణప్రతిఫలాల సూత్రం అని కూడా అంటారు.

చరానుపాత సూత్రం ప్రకారం మొత్తం ఉత్పత్తి, సగటు ఉత్పత్తి, ఉపాంత ఉత్పత్తి ప్రారంభంలో పెరిగి ఆ తరవాత అవి వివిధ ఉత్పత్తి స్థాయిల వద్ద గరిష్ట స్థాయికి చేరి క్షీణిస్తాయి. క్షీణించేటప్పుడు మొదటగా ఉపాంత ఉత్పత్తి, ఆ తరవాత సగటు ఉత్పత్తి, అటు తరువాత మొత్తం ఉత్పత్తి క్షీణిస్తాయి.

**ప్రమేయాలు :**

1. ఈ సూత్రం స్వల్ప కాలానికి వర్తిస్తుంది.
2. ఉత్పత్తి పద్ధతులలో మార్పు ఉండదు.
3. శ్రమ మాత్రమే చర ఉత్పత్తి కారకం. మిగతా ఉత్పత్తి కారకాలన్నీ స్థిరం.
4. చర ఉత్పత్తి కారకం యూనిట్లు అన్నీ సజాతీయంగా ఉంటాయి.

**పట్టిక మరియు గ్రాఫ్ ద్వారా సిద్ధాంత వివరణ:**

| **శ్రామికులు** | **మొత్తం ఉత్పత్తి** | **సగటు ఉత్పత్తి** | **ఉపాంత ఉత్పత్తి** | **దశలు** |
|---|---|---|---|---|
| 1 | 8 | 8 | 8 | I |
| 2 | 20 | 10 | 12 | |
| 3 | 36 | 12 | 16 | |
| 4 | 48 | 12 | 12 | II |
| 5 | 55 | 11 | 7 | |
| 6 | 60 | 10 | 5 | |
| 7 | 60 | 8.6 | 0 | III |
| 8 | 56 | 7 | -4 | |

ఒక రైతు వద్ద సేద్యం చేయడానికి 10 ఎకరాల భూమి ఉందని భావిద్దాం. ఇక్కడ భూమిని, మూలధనాన్ని స్థిర కారకాలుగాను, శ్రమను చర కారకంగాను తీసుకున్నాం. శ్రమలోని మార్పులవల్ల మొత్తం, సగటు, ఉపాంత ఉత్పత్తులలో ఏర్పడే మార్పులను పట్టిక లో చూపించడం జరుగుతుంది.

**చరానుపాత సూత్ర విశ్లేషణను తెలుసుకొనేముందు, మొత్తం, సగటు, ఉపాంత ఉత్పత్తుల భావనలను తెలుసుకోవడం అత్యంతావశ్యకం. అవి :**

**(i) మొత్తం ఉత్పత్తి** :ఉత్పత్తి కారకాలన్నీ కలిపి ఉపయోగించడం ద్వారా ఏర్పడ్డ ఉత్పత్తిని "మొత్తం ఉత్పత్తి' అంటారు.

**(ii) సగటు ఉత్పత్తి**: ఒక యూనిట్ చరకారకం శ్రమకు ఉన్న మొత్తం ఉత్పత్తిని సగటు ఉత్పత్తి అంటాం.

$$\text{సగటు ఉత్పత్తి} = \frac{\text{మొత్తం ఉత్పత్తి}}{\text{శ్రామికుల సంఖ్య}}$$

**(iii) ఉపాంత ఉత్పత్తి :** చర సాధనాన్ని అదనంగా ఉపయోగించినందువల్ల మొత్తం ఉత్పత్తిలో వచ్చిన అదనపు పెరుగుదలను ఉపాంత ఉత్పత్తి అంటారు.

ఉపాంత ఉత్పత్తి= <u>మొత్తం ఉత్పత్తిలో మార్పు</u>

చర కారకం శ్రమలో మార్పు

పట్టికను గమనించినపుడు, మొత్తం, సగటు, ఉపాంత ఉత్పత్తులు ప్రారంభంలో పెరిగి తరువాత గరిష్టమై తరవాత క్షీణిస్తున్నట్టుగా చూడవచ్చు. ఈ సూత్రం ప్రకారం ఉత్పత్తిలో 3 దశలు చోటుచేసుకుంటాయి. అవి:

**1.పెరుగుతున్న ప్రతిఫలాలు-మొదటి దశ**

**2. క్షీణ ప్రతిఫలాలు- రెండవ దశ**


**3. రుణాత్మక ప్రతిఫలాలు- మూడవ దశ**

**I .పెరుగుతున్న ప్రతిఫలాలు (మొదటి దశ):** ఈ దశ లో మొత్తం ఉత్పత్తి పెరుగుతున్న రేటులో పెరుగుతుంది. సగటు, ఉపాంత ఉత్పత్తులు కూడా పెరుగుతాయి. మూడవ శ్రామికుడిని నియమించినప్పుడు ఉపాంత ఉత్పత్తి గరిష్టమైంది. నాల్గవ శ్రామికుడిని నియమించినప్పుడు సగటు ఉత్పత్తి గరిష్ఠ స్థాయికి చేరి క్షీణిస్తున్న ఉపాంత ఉత్పత్తికి సమానమైంది. ఈ దశలో ఉపాంత ఉత్పత్తి కంటే మొత్తం ఉత్పత్తి అధికంగాను, సగటు ఉత్పత్తి కంటే ఉపాంత ఉత్పత్తి: అధికంగాను ఉంటాయి, TP>MP>AP.

**II. క్షీణ ప్రతిఫలాలు (రెండవ దశ) :** పెరుగుతున్న ప్రతిఫలాల దశ అనంతరం క్షీణ ప్రతిఫలాల దశ ఏర్పడుతుంది. ఈ దశ లో సగటు ఉత్పత్తి గరిష్టమైనప్పుడు ప్రారంభమై ఉపాంత ఉత్పత్తి శూన్యం, మొత్తం ఉత్పత్తి గరిష్టమయ్యేంత వరకు ఉంటుంది. ఈ దశలో మొత్తం ఉత్పత్తి తగ్గుతున్న రేటులో పెరుగుతుంది. సగటు, ఉపాంత ఉత్పత్తులు క్షీణిస్తుంటాయి. ఈ దశలో సగటు ఉత్పత్తి కంటే మొత్తం ఉత్పత్తి అధికంగాను, ఉపాంత ఉత్పత్తికంటే సగటు ఉత్పత్తి అధికంగాను ఉంటాయి, TP>AP>MP. క్షీణ ప్రతిఫలాల దశలోనే ఉత్పత్తి లాభదాయకంగా ఉంటుంది.

**III. రుణాత్మక ప్రతిఫలాలు (మూడవ దశ):** రెండవ దశను దాటి ఉత్పత్తిని కొనసాగిస్తే ఉపాంత ప్రతిఫలాలు రుణాత్మకమవుతాయి. ఈ దశలో మొత్తం ఉత్పత్తి, సగటు ఉత్పత్తి క్షీణిస్తూ ఉంటాయి, ఉపాంత ఉత్పత్తి రుణాత్మకమౌతుంది. ఈ దశలో సగటు ఉత్పత్తి కంటే మొత్తం ఉత్పత్తి అధికంగాను, ఉపాంత ఉత్పత్తి కంటే సగటు ఉత్పత్తి అధికంగాను ఉంటాయి. TP>AP>MP.

TSBIE




గ్రాఫ్ ను గమనించినపుడు, మొత్తం ఉత్పత్తి A బిందువు వరకు పెరుగుతున్న రేటులో పెరుగుతుంది. తరవాత తగ్గుతున్న రేటులో పెరుగుతూ, అ దగ్గర గరిష్టమై తరవాత క్షీణిస్తుంది. TP తో పాటుగా ఉపాంత ఉత్పత్తి రేఖ, సగటు ఉత్పత్తి రేఖ పైకి వాలుతూ ఉపాంత ఉత్పత్తి రేఖ D బిందువు వద్ద గరిష్ఠంకు చేరింది. B బిందువు వద్ద సగటు ఉత్పత్తి రేఖ గరిష్ట స్థాయికి చేరి ఉపాంత ఉత్పత్తి రేఖతో ఖండించుకోవడం జరిగింది. మొత్తం ఉత్పత్తి రేఖ C దగ్గర గరిష్ఠ స్థాయికి చేరినప్పుడు ఉపాంత ఉత్పత్తి రేఖ $Q_1$, దగ్గర OX- అక్షాన్ని ఖండించడంవల్ల ఉపాంత ఉత్పత్తి శూన్యమైంది. మొత్తం ఉత్పత్తి క్షీణిస్తున్నప్పుడు ఉపాంత ఉత్పత్తి రుణాత్మకంగా ఉంది.

**2. అంతర్గత ఆదాలను బహిర్గత ఆదాలను విశదీకరించండి.**

అంతర్గత ఆదాలు కేవలం స్వతంత్రంగా ఒక సంస్థకు మాత్రమే చెందుతాయి. సంస్థలో ఉత్పత్తి తరహా పెరిగినప్పుడు ఇవి ఏర్పడతాయి. కైర్న్ కాస్ (Cairncoss) అభిప్రాయం ప్రకారం ఒక సంస్థ తన ఉత్పత్తి పరిమాణాన్ని విస్తరించినప్పుడుగాని అంతర్గత ఆదాలు ఏర్పడతాయి. అంతర్గత ఆదాలను సాంకేతిక, నిర్వహణ, మార్కెటింగ్, విత్తపరమైన, సంక్షేమ, నష్టాన్ని భరించే, పరిశోధన ఆదాలుగా వర్గీకరిస్తారు.

TSBIE

**(ఎ) సాంకేతిక ఆదాలు (Technical Economies):**మేలయిన యంత్రాలను, ఉత్పత్తి పద్ధతులను ఉపయోగించినప్పుడు సంస్థకు ఇవి ఏర్పడతాయి. పెద్ద సంస్థల అధీనంలో వనరులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఈ సంస్థలు బాగా తగినటువంటి యంత్రాలను ఏర్పాటు చేసుకోగలవు. ఫలితంగా ఉత్పత్తి పెరిగి, ఉత్పత్తి సగటు వ్యయం తగ్గుతుంది.

**(బి) నిర్వహణ ఆదాలు (Managerial Economies):** పెద్ద సంస్థలు ప్రత్యేక నైపుణ్యం కలిగిన నిర్వహణ విభాగాలను కలిగి ఉన్నప్పుడు ఈ సంస్థలకు లాభం జరుగుతుంది. ఒక్కొక్క విభాగం ఒక నిపుణిడి అధీనంలో ఉంటుంది. కాబట్టి విధి సంబంధిత ప్రత్యేకీకరణ పెరిగి సంస్థలో ఉత్పాదక సామర్థ్యం పెరిగి, ఉత్పత్తి

పెరుగుతుంది. చిన్న సంస్థలు యాజమాన్యంలో ఈ రకమైన ప్రత్యేకీకరణ ప్రవేశపెట్టలేవు. నిపుణులు వారి అజమాయిషీలో సగటు నిర్వహణ వ్యయాన్ని తగ్గించగలరు.

**(సి) మార్కెటింగ్ ఆదాలు (Marketing Economies):** సంస్థ తరహా పెరిగినప్పుడు అధిక మొత్తంలో కొనుగోళ్ళు, అమ్మకాలవల్ల సంస్థకు అంతర్గత ఆదాలు ఏర్పడతాయి. పెద్ద సంస్థలు అధిక మొత్తంలో ముడి పదార్థాలు కొనడంవల్ల తమకు అనుకూల షరతుల ప్రకారం నాణ్యతగల ముడి సరుకులను సమయానికి పొందడం, తక్కువ రవాణా ఖర్చులు. లాంటి ప్రయోజనాలు ఏర్పడతాయి. పెద్ద సంస్థ అయినందువల్ల నాణ్యత గల వస్తువులను తయారు చేస్తుంది. మార్కెటింగ్ నిపుణులతో అమ్మకాల విభాగాన్ని ఏర్పాటు చేసుకుంటే అమ్మకాల్లో కొనుగోళ్ళలో, ప్రకటనల ఖర్చులో ప్రయోజనాలు ఉంటాయి. సంస్థ అనేక రకాల ఉత్పత్తులను చేస్తే అమ్మకం చాలా సులువు. అమ్మకాలు పెరిగి, తరహా ఆదాలు ఏర్పడతాయి.

**(డి) విత్తపరమైన ఆదాలు (Financial Economies):** పెద్ద సంస్థకు ఉన్న మంచిపేరు, అధిక ఆస్తులవల్ల ఋణాలను సులభంగా తక్కువ వడ్డీ రేటుకు, సకాలంలో పొందుతుంది. సంస్థ మూలధనాన్ని మూలధన మార్కెట్లో షేర్లు, డిబెంచర్లు అమ్మడంవల్ల కూడా సేకరిస్తుంది. చిన్న సంస్థల కంటే పెద్ద సంస్థలకు అప్పును పొందడానికి పరపతి సౌలభ్యత ఎక్కువగా, మంచిగా ఉంటుంది.

**(ఇ) సంక్షేమ ఆదాలు (Economies of Welfare):** పెద్ద సంస్థలు అధిక మొత్తంలో శ్రామికులను నియమించుకుంటాయి. సంస్థలు శ్రామికులకు సంక్షేమ సౌకర్యాలను ఏర్పాటు చేస్తాయి. పెద్ద సంస్థలు పనిచేయడానికి మంచి పరిస్థితులను, సంస్థ లోపల, బయట కల్పిస్తాయి. సంక్షేమ సౌకర్యాలకయ్యే వ్యయం ఎక్కువగా ఉన్నా దానివల్ల శ్రామికుల ఉత్పాదక సామర్థ్యం పెరిగి, మొత్తం ఉత్పత్తి పెరగడానికి, ఉత్పత్తి వ్యయం తగ్గడానికి అవకాశం ఉంది.

**(ఎఫ్) నష్టాన్ని భరించే ఆదాలు (Risk-Bearing Economies) :** పెద్ద సంస్థలు చిన్న సంస్థల కంటే సులభంగా నష్టాన్ని (risk) విస్తరించుకోగలవు. ఇది నానా విధాల ఉత్పత్తులు, మార్కెట్ల వల్ల వీలవుతుంది. ఒక రకం వస్తూత్పత్తిలో వచ్చిన నష్టాన్ని ఇతర రకాల వస్తూత్పత్తిలో వచ్చే లాభాలతో భర్తీ చేసుకోవచ్చు. మార్కెట్లను విస్తరించుకోవడంవల్ల ఒక మార్కెట్లో ఉన్న తక్కువ డిమాండు ఇతర మార్కెట్లో ఉన్న అధిక డిమాండ్లో భర్తీ చేసుకోవచ్చు.

**(జి) పరిశోధన ఆదాలు (Economies of Research):** చిన్న సంస్థల కంటే పెద్ద సంస్థలకు అధిక వనరులుంటాయి. అందువల్ల ఈ సంస్థలు పరిశోధన, అభివృద్ధికి అధిక మొత్తంలో ద్రవ్యాన్ని పెట్టుబడిగా పెడతాయి. దీనివల్ల కనుగొనే కొత్త విషయాలను సంస్థ ఉత్పత్తి కార్యకలాపాలలో ఉపయోగించుకొని ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకొని, ఉత్పత్తిని పెంచుకొంటుంది.

**బహిర్గత ఆదాలు (External Economies):**

ఒక సంస్థకు బహిర్గతంగా లభించే ఆదాలే బహిర్గత ఆదాలు, పరిశ్రమ మొత్తంలో విస్తరణ ఏర్పడినప్పుడు పరిశ్రమలో ఉత్పత్తి పరిమాణం పెరిగి ఈ ఆదాలు పరిశ్రమలోని అన్నీ సంస్థలకు లభిస్తాయి. పరిశ్రమను ఒక ప్రాంతంలో స్థాపించినప్పుడు నవ కల్పనలను (Inventions) ప్రవేశపెట్టడంవల్ల ప్రత్యేక్తీకరణను ప్రవేశపెట్టడంవల్ల ఈ ఆదాలు సంస్థలకు లభిస్తాయి. బహిర్గత ఆదాలు కింద పేర్కొనబడ్డాయి.

**(ఎ) కేంద్రీకరణ ఆదాలు (Economics of Concentration)** : ఒక పరిశ్రమ ఒక ప్రాంతంలో కేంద్రీకరణ జరిగితే కొన్ని సాధారణ సౌకర్యాలు ఏర్పడతాయి. వీటిని సంస్థలన్నీ అనుభవిస్తాయి. నైపుణ్యం కలిగిన శ్రామికులు లభించడం; మెరుగైన రవాణా, సమాచార సౌకర్యాలు; బ్యాంకులు, విత్త సంస్థలు, బీమా. అంతేకాక అనుషంగిక పరిశ్రమలు కేంద్రీకృతంగా ఏర్పడి స్థానికమైన పరిశ్రమకు కావలసిన పనిముట్లు, ఇతర ముడి సరుకులను సరఫరా చేయడంలాంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఉప ఉత్పత్తులను ఉపయోగించుకొనే పరిశ్రమలు కూడా స్థాపించబడతాయి.

**(బి) సమాచార ఆదాలు (Economies of Information)**: పరిశ్రమకు చెందిన సమాచార కేంద్రం తమ ప్రచురణల ద్వారా ముడి సరుకుల లభ్యత, ఆధునిక యంత్రాలు, ఎగుమతి అవకాశాలు, మార్కెటింగ్ సమాచారాన్ని, ఇతర అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సంస్థలకు అందిస్తుంది.

**(సి) సంక్షేమ ఆదాలు (Economies of Welfare):** ఒక సంస్థతో పోల్చినప్పుడు శ్రామికులకు సంక్షేమ సౌకర్యాలను అందించడంలో ఒక పరిశ్రమ అధిక అనుకూల స్థితిలో ఉంటుంది.

**(డి) ప్రత్యేకీకరణ ఆదాలు (Economies of Specialization):** పరిశ్రమ పరిమాణం పెరిగితే ప్రక్రియలను విడగొట్టి సంస్థలు, వివిధ ప్రక్రియలలో ప్రత్యేకీకరణను సాధిస్తాయి. ఉదాహరణకు ప్రత్తి మిల్లులు, దారాన్ని ఉత్పత్తి చేసే మిల్లులు మొదలైనవి. ఫలితంగా పరిశ్రమ మొత్తానికి లాభం చేకూరుతుంది. ఉత్పత్తి పెరిగి, ఒక వస్తు యూనిట్కు ఉత్పత్తి వ్యయాలు తగ్గుతాయి.

## Section-C (2మార్కులు)

**1.భూమి లక్షణాలను వివరించండి.**

భూమి అంటే కేవలం నేల లేదా ఉపరితలం మాత్రమే కాకుండా అడవులు, నీరు, గాలి, వాతావరణం, ఖనిజాలు, మొదలగునవి . భూమి లక్షణాలు :

1.భూమి ప్రకృతి వల్ల లభించిన ఉచిత కానుక.

2. భూమి సప్లయ్ పరిమితం.

3. భూమికి గమనశీలత లేదు.

4. భూమికి వినాశనం కాదగని శక్తులు ఉన్నాయి.

5. భూమి తనంతట తానుగా దేనినీ ఉత్పత్తి చేయదు.

**2. ఉత్పత్తి ఫలంను నిర్వచించండి.**

ఉత్పత్తి ఫలం ఉత్పాదకాలకు, ఉత్పత్తికి మధ్య ఉండే భౌతిక సంబంధాన్ని తెలుపుతుంది. ఉత్పత్తి ఫలాన్ని కింది సమీకరణం రూపంలో చెప్పవచ్చు:

Q = f (N, L, K, O, T)

ఈ సమీకరణంలో:

| | | |
|---|---|---|
| N= భూమి | L= శ్రమ | |
| K= మూలధనం | O= వ్యవస్థాపనను | T = సాంకేతిక ప్రగతి |

**3. అవకాశ వ్యయం అంటే ఏమిటి?**

దీనిని ప్రత్యామ్నాయ వ్యయం లేదా ఆర్థిక వ్యయం అని కూడా అంటారు. ఒక ఉత్పత్తి కారకాన్ని ఒక వస్తూత్పత్తికి బదులుగా మరొక వస్తూత్పత్తిని చేయడానికి వాడితే కోల్పోయిన ప్రత్యామ్నాయ ఉత్పత్తి విలువే అవకాశ వ్యయం అంటారు . ఒక రైతు వరిపంట పండించడానికి బదులుగా గోధుమ పంట పండించడానికి భూమిని వాడితే అదే భూమిలో పండించగలిగి ఉండే వరి పంట విలువే గోధుమ పంటకుండే అవకాశ వ్యయం.

TSBIE


## Unit-5
## మార్కెట్ విశ్లేషణ

### Section-A (10 మార్కులు)

**1. మార్కెట్ల వర్గీకరణను విశదీకరించండి.**

సాధారణంగా వస్తుసేవల అమ్మకాలు, కొనుగోళ్ళు జరిగే ప్రదేశాన్ని మార్కెట్ గా పరిగణిస్తాం. మామూలుగా మార్కెట్ అనే పదాన్ని కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్,బంగారం, వెండి మార్కెట్, షేర్ మార్కెట్ మొదలైనవాటిని తెలియచేయడానికి ఉపయోగిస్తాం. ఆధునిక కాలంలో మార్కెట్ భావనలో గొప్ప మార్పులు ఏర్పడ్డాయి. ఆధునిక కాలంలో వస్తువులను కొనడానికి, అమ్మడానికి మార్కెట్కు వెళ్ళవలసిన అవసరం లేదు. ప్రస్తుతం వస్తువు అమ్మకాలు, కొనుగోళ్ళు మార్కెట్కు వెళ్ళకుండానే సమాచార సౌకర్యాల ద్వారా జరపవచ్చు. ప్రజలు టెలిఫోన్లు, మొబైల్ ఫోన్లు, ఇంటర్ నెట్ (అంతర్జాలం) సదుపాయాల ద్వారా దూర ప్రాంతాల నుంచి వస్తు, సేవల కొనుగోళ్ళు, అమ్మకాలు జరపడాన్ని మనం గమనించవచ్చు.

**మార్కెట్ల వర్గీకరణ : మూడు అంశాల ఆధారంగా మార్కెట్ల వర్గీకరణ జరుగుతుంది. అవి (1) కాలం (ii) స్థలం (III) పోటీ**




**(i) కాలానుసార మార్కెట్లు (Time Based Markets): కాల వ్యవధి ఆధారంగా మార్కెట్లు మూడు రకాలుగా ఉంటాయి. అవి :**

**a) మార్కెట్ కాలం లేదా అతి స్వల్ప కాలం (Market Period or Very Short period):** ఉత్పత్తిదారుడు అతి స్వల్ప కాలంలో ఒక వస్తువు ఉత్పత్తిలో ఎలాంటి మార్పు చేయలేదు. అందువల్ల సప్లయ్ స్థిరంగా ఉంటుంది. నశ్వర వస్తువులకు (perishable goods) ఈ మార్కెట్ వర్తిస్తుంది.

**b) స్వల్ప కాలం (Short Period):** స్వల్ప కాలంలో సప్లయి కొంతవరకు మార్చవచ్చు. కొన్ని ఉత్పాదకాలను మార్చడం ద్వారా ఇది సాధ్యపడుతుంది. శ్రమలాంటి చర ఉత్పాదకాలను మార్చడం వల్ల ఇది సాధ్యం.

**c) దీర్ఘ కాలం (Long Period):** దీర్ఘకాలంలో వస్తువుకుండే డిమాండ్ ఆధారంగా ఉత్పత్తిదారుడు అన్ని ఉత్పాదకాల్లో మార్పులు చేస్తాడు. దీర్ఘ కాలంలో సప్లయ్లో కావాల్సిన సర్దుబాట్లు, చేయవచ్చు.

**(ii) స్థలానుసార మార్కెట్లు (Area Based Markets): స్థలం ఆధారంగా మార్కెట్లను స్థానిక, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లుగా వర్గీకరించవచ్చు.**

**a) స్థానిక మార్కెట్ (Local Market) :** ఒక వస్తువు అమ్మకాలు అది ఉత్పత్తి అయిన ప్రాంతంలోనే జరిగితే దానిని స్థానిక మార్కెట్ అంటారు. కూరగాయలు, పూలు, పండ్లు మొదలుగునవి.

**b) జాతీయ మార్కెట్ (National Market) :** ఒక వస్తువుకు దేశంలోని అన్ని ప్రాంతాలలో డిమాండ్, సప్లయ్ ఉన్నట్లయితే అది జాతీయ మార్కెట్గా పిలువబడుతుంది. ఉదా: గోధుమ, బియ్యం, ప్రత్తి మొదలైనవి.

**c) అంతర్జాతీయ మార్కెట్ (International Market):** ప్రపంచంలోని వివిధ దేశాలలో వస్తువులను కొనడం, అమ్మడం జరిగితే అది అంతర్జాతీయ మార్కెట్గా పిలువబడుతుంది. ఉదా: బంగారం, వెండి, పెట్రోల్ మొదలైనవి.

**(ii) పోటీ ఆధార మార్కెట్లు (Competition Based Markets): పోటీ స్వభావం ఆధారంగా మార్కెట్లను సంపూర్ణ పోటీ, అసంపూర్ణ పోటీ మార్కెట్లుగా వర్గీకరించవచ్చు.**

**a) సంపూర్ణ పోటీ (Perfect Competition) :** అత్యధిక సంఖ్యలో కొనుగోలుదార్లు, అమ్మకందార్లు ఉండేదే సంపూర్ణ పోటీ మార్కెట్, అందరూ సజాతీయ వస్తువునే కొనడం, అమ్మడం జరుగుతుంది.

**b) అసంపూర్ణ పోటీ (Imperfect Competition):** కొనుగోలుదార్ల మధ్య కాని, అమ్మకం దార్ల మధ్య కాని సంపూర్ణ పోటీ లేనటువంటి దానిని అసంపూర్ణ పోటీ అంటారు. అందువల్ల ఒకే రకం వస్తువుకు వేరువేరు ధరలుంటాయి. అసంపూర్ణ పోటీ మార్కెట్ను ఏకస్వామ్యం, ఏకస్వామ్య పోటీ, పరిమితస్వామ్యం, ద్విదాధిపత్యం మార్కెట్లుగా విభజించడం జరిగింది.

**2. సంపూర్ణ పోటీ అర్థాన్ని వివరించండి. సంపూర్ణ పోటీలో ధర నిర్ణయ విధానాన్ని చిత్రీకరించండి.**

**సంపూర్ణపోటీ ముఖ్య లక్షణాలను కింద ఇవ్వడమైంది:**

1. అమ్మకందార్లు ఈ మార్కెట్లో అధిక సంఖ్యలో కొనుగోలుదార్లు, అమ్మకందార ఉంటారు.

2. సజాతీయ వస్తువులు : పరిశ్రమలోని అన్ని సంస్థలు అన్ని విషయాల్లో ఒకే విధంగా ఉండే సజాతీయ వస్తువులను తయారు చేస్తాయి.

3. కృత్రిమ అవరోధాలు ఉండవు అమ్మకందారులు తమ వస్తువులను ఏ కొనుగోలుదార్లకైనా అమ్మే స్వేచ్ఛను కలిగి ఉంటారు.

4. పరిశ్రమలోకి ప్రవేశించడానికి, నిష్క్రమించడానికి సంస్థలకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది.

5, ఉత్పత్తి కారకాలకు (భూమి, శ్రమ, మూలధనం, ఉద్యమిత్వం) సంపూర్ణ గమనశీలత ఉంటుంది.

6. మార్కెట్ అంతటా వస్తువుకు ఒకే ధర ఉంటుంది.

7. మార్కెట్ను గురించి సంపూర్ణ పరిజ్ఞానం కొనుగోలుదార్లకు, అమ్మకందార్లకు ఉంటుంది.

**సంపూర్ణ పోటీలో ధర నిర్ణయం (Price Determination under Perfect Competition):**

సంపూర్ణ పోటీలో సప్లయి, డిమాండు శక్తులు పరిశ్రమలో వస్తువుకు ధరను నిర్ణయిస్తాయి. సప్లయ్, డిమాండ్లని మార్చడం ద్వార సమతౌల్య ధరను నిర్ణయించవచ్చు. యే ధర వద్ద నైతే మార్కెట్ డిమాండ్ మరియు మార్కెట్ సప్లయ్ సమానంగా వుంటాయో అక్కడ సమతౌల్య ధర నిర్ణయించబడుతుంది.

**పట్టిక**


| ధర రూ. | మార్కెట్ డిమాండ్ (కెజిలలో) | మార్కెట్ సప్లయ్(కెజిలలో) |
|---|---|---|
| 10 | 60 | 20 |
| 20 | 50 | 30 |
| **30** | **40** | **40** |
| 40 | 30 | 50 |
| 50 | 20 | 60 |

**సమతౌల్య ధర(30 రూ= మార్కెట్ డిమాండ్ (40 కేజి) = మార్కెట్ సప్లయ్ (కేజి)**

పై పట్టిక వస్తువుకున్న డిమాండ్, సప్లయ్లను సూచిస్తుంది. ధరలోని మార్పులవల్ల సప్లయ్, డిమాండ్లు మారతాయి. ధర పెరుగుతుంటే డిమాండ్ పరిమాణం తగ్గుతుంది. అంటే ధరకు, డిమాండ్కు విలోమ సంబంధం ఉంది. వస్తువు ధర పెరిగితే సప్లయి పరిమాణం పెరుగుతుంది. అంటే ధరకు, సప్లయ్ కు అనులోమ సంబంధం ఉంది.

**ధర 30 రూపాయలుగా ఉన్నప్పుడు డిమాండ్, సప్లయ్ సమానంగా అంటే 40 కేజీలుగా ఉన్నాయి. ఈ ధరనే సమతౌల్య ధర' లేదా సంపూర్ణ పోటీ మార్కెట్ ధరగా చెప్పవచ్చు.**

TSBIE




పటం లో OX అక్షంపైన వస్తు డిమాండ్ మరియు సప్లయిని, OY అక్షంపైన వస్తు ధరను చూపించడం జరిగింది. పటంలో DD అనేది డిమాండ్ రేఖ, SS అనేది సప్లయ్ రేఖ. పై పటంలో డిమాండ్ (DD), సప్లయ్ (SS) రేఖలు E బిందువు వద్ద ఖండించుకున్నప్పుడు OP ధర 30 రూ.ఉంది. **OP 30 రూ. ధర అనేది సమతౌల్యపు ధర**, 0Q పరిమాణం 40 కేజి సమతౌల్యపు సప్లయ్, డిమాండ్ ఉంటుంది.

TSBIE

**Section-c (2 మార్కులు)**

**1.మార్కెట్ని నిర్వచించండి.**

సాధారణంగా వస్తుసేవల అమ్మకాలు, కొనుగోళ్ళు జరిగే ప్రదేశాన్ని మార్కెట్ గా పరిగణిస్తాం. మామూలుగా మార్కెట్ అనే పదాన్ని కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్,బంగారం, వెండి మార్కెట్, షేర్ మార్కెట్ మొదలైనవాటిని తెలియచేయడానికి ఉపయోగిస్తాం. ఆధునిక కాలంలో వస్తువులను కొనడానికి, అమ్మడానికి మార్కెట్కు వెళ్ళవలసిన అవసరం లేదు. ప్రస్తుతం వస్తువు అమ్మకాలు, కొనుగోళ్ళు మార్కెట్కు వెళ్ళకుండానే సమాచార సౌకర్యాల ద్వారా జరపవచ్చు.

**2. ఏకస్వామ్యంను నిర్వచించండి.**

ఏకస్వామ్యం అంటే ఒకే ఉత్పత్తిదారుడు ఉన్న మార్కెట్ అని అర్థం. గ్రీక్ భాషలో 'mono' అంటే ఒక్కరు అని, 'poly' అంటే అమ్మకందారులు అని అర్థం. మార్కెట్లో ఒక్క సంస్థ మాత్రమే వస్తూత్పత్తిని చేస్తుంది. ఏకస్వామ్యంలో తయారయ్యే వస్తువుకు సమీప ప్రత్యామ్నాయాలుండవు.

**3. ద్విదాధిపత్యం అంటే ఏమిటి?**

గ్రీక్ భాషలో 'duo' అంటే ఇద్దరు అని, 'poly' అంటే అమ్మకందారులు అని అర్థం. ఈ రకం మార్కెట్ వ్యవస్థలో ఇద్దరు ఉత్పత్తిదారులు మాత్రమే వస్తూత్పత్తిని కొనసాగిస్తారు. వీరు మార్కెట్ పై పూర్తి ఆధిపత్యాన్ని కలిగి ఉంటారు. ద్విదాధిపత్యం సూక్ష్మ రూపంలో ఉండే పరిమితస్వామ్యం.

**4. సమతౌల్యపు ధరను వివరించండి.**

ఏ ధర వద్ద నైతే మార్కెట్ డిమాండ్ మరియు మార్కెట్ సప్లయ్ సమానంగా వుంటాయో దానిని సమతౌల్య ధరగ చెప్పవచ్చు.

**సమతౌల్య ధర= మార్కెట్ డిమాండ్ = మార్కెట్ సప్లయ్**

**5. అమ్మకం వ్యయాలు అంటే ఏమిటి?**

వీటిని ప్రకటన లేదా మార్కెటింగ్ వ్యయాలు అని కూడా పిలుస్తారు. సంస్థలు అమ్మకాల పెంపుదల కోసం ప్రకటన వ్యయాలను ఒక సాధనంగా ఉపయోగించుకోవడం జరుగుతుంది. ఈ వ్యయాలు ఏకస్వామ్య పోటీ మార్కెట్ ముఖ్య లక్షణం.

TSBIE

## Unit-6
## పంపిణీ సిద్ధాంతాలు
## Section-B (5మార్కులు)

### 1. నిజ వేతనాలను నిర్ణయించే కారకాలు ఏమిటి?

ద్రవ్య రూపంలో శ్రామికులకు చెల్లించబడిన వేతనాల కొనుగోలు శక్తిని వాస్తవిక వేతనం అంటారు. అంటే ద్రవ్య వేతనం ద్వారా శ్రామికుడు కొనగల వస్తుసేవల సముదాయమే వాస్తవిక వేతనం.

**వాస్తవిక వేతనాలు కింది అంశాలపై ఆధారపడతాయి.**

**1. ధరల స్థాయి:** ద్రవ్యం కొనుగోలు శక్తి వాస్తవిక వేతనాన్ని నిర్ణయిస్తుంది. ద్రవ్యం కొనుగోలు శక్తి ధరల స్థాయిపై ఆధారపడి ఉంటుంది. ధరలు ఎక్కువగా ఉంటే ద్రవ్యం కొనుగోలు శక్తి తక్కువగా ఉంటుంది. ధరలు తక్కువగా ఉంటే ద్రవ్యం కొనుగోలు శక్తి ఎక్కువగా ఉంటుంది. అలాగే ధరలు మారకుండా ఉండి, ద్రవ్య వేతనం అధికంగా ఉంటే వాస్తవిక వేతనం పెరుగుతుంది, ద్రవ్య వేతనం తగ్గితే వాస్తవిక వేతనం కూడా తగ్గుతుంది.

**2. చెల్లింపు విధానం** : యజమానులు శ్రామికులకు వేతనాలలో కొంత భాగం ద్రవ్య రూపంలో ఇస్తారు. మరికొంత భాగంవస్తు, సేవల రూపంలో ఇస్తారు. ఉదా : ఉచిత గృహ వసతి, వైద్య సౌకర్యాలు, పిల్లలకు ఉచిత విద్యా సౌకర్యాలు, ఉచిత రవాణా మొదలైనవి. ఇటువంటి సౌకర్యాలు అధికంగా ఉంటే శ్రామికుల వాస్తవిక వేతనాలు కూడా అధికంగా ఉంటాయి,

**3. ఉద్యోగ క్రమబద్ధత** : వాస్తవిక వేతనాలు ఉద్యోగ క్రమబద్ధత పైన ఆధారపడుతాయి. శాశ్వత ఉద్యోగుల ద్రవ్య వేతనం తక్కువగా ఉన్నప్పటికీ వాస్తవిక వేతనం ఎక్కువ. కానీ తాత్కాలిక ఉద్యోగుల ద్రవ్య వేతనం ఎక్కువగా ఉన్నప్పటికీ వాస్తవిక వేతనం తక్కువ.

**4. పని స్వభావం** : ఉద్యోగంలో ఉండే నష్ట భయం, ప్రమాదాలను బట్టి కూడా వాస్తవిక వేతనాలు నిర్ణయించబడతాయి. నష్టభయం ఉన్న పనిలో ద్రవ్య వేతనాలు ఎక్కువగా ఉన్నప్పటికీ వాస్తవిక వేతనాలు తక్కువగా ఉంటాయి. ఉదాహరణకు, జలాంతర్గామిలోని నావికులు, గనులలో పనిచేసే కార్మికులు మొదలైనవారు అన్ని సందార్భలలో ప్రమాదాలను, నష్ట భయాన్ని ఎదుర్కొంటారు.

**5. పనిచేసే పరిస్థితులు:** శ్రామికుల వాస్తవిక వేతనాలు వారు ఏ పరిస్థితుల్లో పని చేస్తున్నారు అనే విషయంపై కూడా ఆధారపడి ఉంటాయి. తక్కువ పని గంటలు కలిగి, సరైన వెలుతురు, గాలి, వినోద సౌకర్యాలు మొదలైనవి ఉంటే, ఇలాంటి పరిస్థితుల్లో వాస్తవిక వేతనాలు ఎక్కువగా ఉన్నాయని భావించవచ్చు. ఇలాంటి సౌకర్యాలు లేకపోతే పనిచేసే వారి ద్రవ్య వేతనాలు ఎక్కువగా ఉన్నప్పటికీ వారి వాస్తవిక వేతనం తక్కువ.

**6. అదనపు సంపాదనలు** : శ్రామికుడు తన వేతనంలో పాటు అదనపు ఆదాయాన్ని ఆర్జించే అవకాశం ఉంటే అతని

వాస్తవిక వేతనం ఎక్కువ. ఉదాహరణకు, ప్రభుత్వ డాక్టరు జీతంతోపాటు ప్రైవేట్ ప్రాక్టీసు ద్వారా అదనపు ఆదాయాలను ఆర్జించవచ్చు.

**7. భవిష్యత్తు అవకాశాలు** : ఏ ఉద్యోగాలలోనయితే భవిష్యత్లో పదోన్నతులకు అవకాశం ఉండి, ఎక్కువ వేతనాలు పొందే అవకాశం ఉంటుందో అక్కడ వాస్తవిక వేతనాలు ఎక్కువ. అదే విధంగా పదోన్నతులు, ఎక్కువ వేతనాలు లేకుంటే వాస్తవిక వేతనం తక్కువగా ఉంటుంది.

**8. సకాలంలో చెల్లింపులు:** వేతనాలు ముందుగా నిర్ణయించిన కాల వ్యవధిలో సక్రమంగా, ఖచ్చితంగా చెల్లించబడితే అలాంటి వృత్తులలో ద్రవ్య వేతనాలు తక్కువగా ఉన్నప్పటికి వాస్తవిక వేతనాలు ఎక్కువ. అలాగే సకాలంలో, ఖచ్చితంగా వేతనాలు చెల్లింపు జరగనట్లయితే వాస్తవిక వేతనాలు తక్కువగా ఉంటాయి.

**9. సాంఘిక హోదా** : బాంకు అధికారికి, న్యాయమూర్తికి ద్రవ్య వేతనాలు సమానంగా ఉన్నప్పటికీ సాంఘిక హోదావల్ల న్యాయమూర్తి వాస్తవిక వేతనం బాంకు అధికారి కంటే ఎక్కువగా ఉంటుంది.

**2. స్థూల లాభం భావనను వివరించండి.**

మొత్తం రాబడికి, మొత్తం ఉత్పత్తి వ్యయానికి ఉన్న తేడాను స్థూల లాభంగా పరిగణిస్తారు. స్థూల లాభంలో కింది అంశాలుంటాయి.

(a) ఉత్పత్తిలో ఉత్పత్తిదారుడు తన సొంత భూమిని లేదా భవనాలను ఉపయోగించి ఉంటే వాటికి చెల్లించవలసిన ప్రతిఫలాలు స్థూల లాభంలో ఉంటాయి.

(b) తన వ్యాపారంలో ఉద్యమదారుడు తన మూలధనాన్ని వాడితే దానికి చెల్లించాల్సిన వడ్డీ.

(c) ఉద్యమదారుని నిర్వహణకు చెల్లించాల్సిన వేతనం.

(d) ఉత్పత్తి సాధనాల తరుగుదల చార్జీలు, బీమా చెల్లింపులు స్థూల లాభంలో ఉంటాయి.

(e) నికర లాభం

**స్థూల లాభం = (అప్రకటిత భాటకం + అప్రకటిత వడ్డీ, + అప్రకటిత వేతనం + తరుగుదల ఛార్జీలు + బీమా చెల్లింపులు) - నికర లాభం**

## Section-C (2 మార్కులు)

**1. ఒప్పంద భాటకం అంటే ఏమిటి ?**

ఒప్పంద భాటకం అంటే నిర్ణీత కాలానికి భూమి, గృహాలు మొదలైన వాటి సేవలకు ముందుగా నిర్ణయించిన ఒప్పందం ప్రకారం చెల్లించే ప్రతిఫలం.

**2 . ద్రవ్య వేతనాలు అంటే ఏమిటి?**

ద్రవ్య వేతనాలను నామమాత్రం వేతనాలని కూడా అంటారు. శ్రామికులు శారీరక, మానసిక శ్రమను అందిస్తారు. అందుకు ప్రతిఫలంగా శ్రామికులు వేతనాలను ద్రవ్య రూపంలో లేదా నగదు రూపంలో పొందితే వాటిని ద్రవ్య వేతనాలు అంటారు.

**3. నికర వడ్డీ అంటే ఏమిటి?**

నికర వడ్డీ అంటే కేవలం మూలధనం లేదా ద్రవ్య సేవకు మాత్రమే ఇచ్చే ప్రతిఫలం. ఆర్థిక పరిభాషలో ఇదే వడ్డీ రేటు. దీనినే స్వచ్ఛ వడ్డీ (Pure interest) అంటారు.

**4. స్థూల లాభం అంటే ఏమిటి ?**

మొత్తం రాబడికి, మొత్తం ఉత్పత్తి వ్యయానికి ఉన్న తేడాను స్థూల లాభంగా పరిగణిస్తారు. స్థూల లాభంలో కింది అంశాలుంటాయి.

| |
|---|
| **స్థూల లాభం = (అప్రకటిత భాటకం + అప్రకటిత వడ్డీ, + అప్రకటిత వేతనం + తరుగుదల ఛార్జీలు + బీమా చెల్లింపులు) +నికర లాభం** |

TSBIE


## Unit-7

## జాతీయాదాయ విశ్లేషణ

### Section-A (10 మార్కులు)

**1. జాతీయాదాయాన్ని లెక్కించడానికి గల వివిధ పద్ధతులు ఏమిటి? వాటిని వివరించండి.**

ఒక సంవత్సర కాలంలో ఒక దేశంలో ఉత్పత్తి అయిన వస్తు సేవల మార్కెట్ విలువను జాతీయాదాయం అంటారు.దీనిని కేంద్ర గణాంక సంస్థ (CSO)లెక్కిస్తుంది.జాతీయ ఆదాయాన్ని గణించడానికి మూడు పద్ధతులు ఆచరణలో కలవు. అవి: **(1) ఉత్పత్తి మదింపు పద్ధతి లేదా ఉత్పాదిత పద్ధతి (2) ఆదాయ మదింపు పద్ధతి (3) వ్యయ మదింపు పద్ధతి**




**(1). ఉత్పత్తి మదింపు పద్ధతి (Product. Method).**

దీన్ని ఇన్వెంటరీ పద్ధతి లేదా వస్తు సేవల పద్ధతి అంటారు. ఈ పద్ధతిలో స్థూల జాతీయోత్పత్తిని గణించడానికి ఒక సంవత్సర కాలంలో ఒక దేశంలో ఉత్పత్తి అయిన అంతిమ వస్తు సేవల పరిమాణాన్ని వాటి మార్కెట్ ధరలతో గుణించి వాటి విలువను నిర్ణయిస్తారు.

| |
|---|
| **స్థూల జాతీయోత్పత్తి (GNP) = $(P_1 . Q_1, + P_2 . Q_2 + .... + P_n . Q_n)$ + విదేశీ నికర ఆదాయం.** |

ఇచ్చట

GNP = స్థూల జాతీయోత్పతి

P = వస్తు సేవల ధరలు

Q = ఉత్పత్తి అయిన వస్తుసేవల పరిమాణం

n= వివిధ రంగాలు ఉత్పత్తి చేసిన వస్తువులు, సేవలు

**జాగ్రత్తలు:**

1. ఈ పద్ధతిలో మాధ్యమిక వస్తువులు, సేవలు మొదలైన వాటి విలువలను లెక్కించకూడదు.

2. కేవలం అంతిమ వస్తు సేవల విలువలను మాత్రమే లెక్కించాలి.

**(2). ఆదాయ మదింపు పద్ధతి (Income Method)**

ఈ పద్ధతిలో దేశంలో వివిధ ఉత్పత్తి కారకాలకు ప్రతిఫలంగా లభించే భాటకం, వేతనం, వడ్డీ, లాభంలను కలిపితే జాతీయాదాయం తెలుస్తుంది. బదిలీ చెల్లింపులను కలపకూడదు. దీనినే ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా జాతీయాదాయం అని అంటారు.

| **జాతీయాదాయం = భాటకం + వేతనం + వడ్డీ + లాభం..** |
|---|

ఆర్థిక వ్యవస్థనందు జాతీయాదాయంలో ఉత్పత్తి కారకాల వాటాల పంపిణీని ఈ పద్ధతి వివరిస్తుంది.

**(3).వ్యయాల మదింపు పద్ధతి (Expenditure Method)**

ఈ పద్ధతిలో ఒక సంవత్సర కాలంలో వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వం వస్తుసేవలపై చేసిన ఖర్చు మొత్తాలను, నికర ఎగుమతులు కూడితే జాతీయాదాయం తెలుస్తుంది.

| **NI=EH+EF+EG+Net Exports.** |
|---|

ఇచ్చట,

NI= జాతీయాదాయం,

EH= గృహ రంగం చేసిన ఖర్చు,

EF= సంస్థల వ్యయం,

EG = ప్రభుత్వం చేసిన ఖర్చు మొత్తం.

Net Exports = నికర ఎగుమతులు.

| **జాతీయాదాయం = గృహ రంగం చేసిన ఖర్చు + సంస్థల వ్యయం + ప్రభుత్వ వినియోగ వ్యయం + నికర ఎగుమతులు.** |
|---|

జాతీయ వ్యయానికి జాతీయాదాయం సమానమనే ప్రమేయం పైన ఈ పద్ధతి ఆధారపడింది. కేవలం అంతిమ వస్తుసేవలపై వ్యయాన్ని మాత్రమే గణనలోకి చేర్చే విధంగా జాగ్రత్త వహించాలి.

<u>**Section-B (5 మార్కులు)**</u>

**1.జాతీయాదాయాన్ని నిర్ణయించే అంశాలు ఏవి?**

**ఒక దేశ జాతీయాదాయ పరిమాణం అనేక అంశాలతో ప్రభావితమై నిర్ణయింపబడుతుంది:**

**(ఎ) సహజ వనరులు** : ఒక దేశంలో లభ్యమయ్యే సహజ వనరులు, శీతోష్ణస్థితి, భౌగోళిక అంశాలు, భూసారం, గనులు, ఇంధన వనరులు మొదలైనవి జాతీయదాయ పరిమాణాన్ని ప్రభావితం చేస్తాయి.

**(బి) ఉత్పత్తికారకాల నాణ్యత, పరిమాణం:** ఒక దేశంలోని ఉత్పత్తికారకాల నాణ్యత, పరిమాణంపైననే ముఖ్యంగా జాతీయాదాయ పరిమాణం ఆధారపడుతుంది. ఉదా: భూమి పరిమాణం, నాణ్యత, వాతావరణం,

TSBIE

వర్షపాతం మొదలైనవి. వ్యవసాయ ఉత్పత్తి పరిమాణాన్ని, నాణ్యతను తద్వారా జాతీయాదాయ పరిమాణాన్ని నిర్ణయిస్తాయి.

**(సి) సాంకేతిక విజ్ఞాన స్థాయి:** ఒక దేశంలో సాంకేతిక విజ్ఞాన ప్రగతిస్థాయిని అనుసరించి ఉత్పత్తి, జాతీయాదాయ పరిమాణం నిర్ణయింపబడుతుంది. ఒక దేశ ప్రకృతి వనరుల అభిలషణీయ వినియోగానికి అధునాతన ఉత్పత్తి పద్ధతులు దోహదం చేస్తాయి.

**(డి) రాజకీయ నిర్ణయాలు, స్థిరత్వం :** ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధివల్ల వేగంగా జాతీయాదాయ వృద్ధి రేటు పెంపుకు రాజకీయ నిర్ణయాలు, స్థిరత్వం దోహదం చేస్తాయి.

**2. ఏవేని మూడు జాతీయాదాయ నిర్వచనాలను చర్చించండి.**

**జాతీయాదాయ నిర్వచనాలను స్థూలంగా రెండు రకాలుగా పేర్కొనవచ్చు. అవి :**

- **(i) మార్షల్, పిగూ, ఫిషర్ ప్రతిపాదించిన సంప్రదాయ నిర్వచనాలు,**
- **(ii) ఆధునిక నిర్వచనాలు.**

**(1) మార్షల్ నిర్వచనం:** మార్షల్ ప్రకారం, "ఒక దేశంలోని శ్రమ, మూలధనం సహజ వనరుల సహాయంతో ప్రతి సంవత్సరం ఉత్పత్తి చేసే భౌతిక, అభౌతిక వస్తు, సేవలతో కూడుకున్న నికర వస్తు సేవల మొత్తమే ఆ దేశ వాస్తవిక నికర వార్షిక ఆదాయం." ఈ నిర్వచనంలోని 'నికర' పదం స్థూల జాతీయాదాయం నుంచి తరుగుదలను తీసివేయడం మరియు విదేశాల నుంచి ఆదాయాలను చేర్చుటను సూచిస్తుంది.

**(2) పిగూ నిర్వచనం:** పిగూ ప్రకారం 'ద్రవ్య రూపంలో కొలవడానికి వీలయి విదేశాల నుంచి లభించే నికర ఆదాయంతో సహా సమాజానికి సంప్రాప్తించే ఆదాయాన్ని జాతీయాదాయం అంటారు.

**(3) ఫిషర్ నిర్వచనం :** ఫిషర్ ప్రకారం "తుదిగా వినియోగదారులు భౌతిక లేదా మానవ పరిసరాల నుంచి పొందే సేవల సముదాయమే జాతీయాదాయం. సంవత్సరంలో అందిన సేవలనే ఆదాయంగా పరిగణిస్తాం".

**(4) కుజ్నెట్స్ నిర్వచనం :** ఆధునిక దృక్పథం ననుసరించి, కుజ్నెట్స్ ప్రకారం, 'ఒక దేశ ఉత్పాదక వ్యవస్థ నుంచి అంతిమ వినియోగదారులకు ఒక సంవత్సర కాలంలో ప్రవహించే వస్తు, సేవల నికర ఉత్పత్తిని జాతీయాదాయం అంటారు.

## Section-C (2 మార్కులు)

**1. జాతీయాదాయం అంటే ఏమిటి?**

ఒక సంవత్సర కాలంలో ఒక దేశంలో ఉత్పత్తి అయిన వస్తు సేవల మార్కెట్ విలువను జాతీయాదాయం అంటారు.దీనిని కేంద్ర గణాంక సంస్థ (C.S.O)లెక్కిస్తుంది.

TSBIE

**2. సబ్సిడీలు అంటే ఏమిటి?**

ఉత్పత్తిదారుడు ఉత్పత్తిని ఉత్పత్తి వ్యయం కంటే తక్కువ ధరకు అమ్మితే నష్టం వస్తుంది. దీని సర్దుబాటు కోసం ఉత్పత్తిదారులకు ప్రభుత్వం ఇచ్చే నిధులను సబ్సిడీలు అంటారు.

**3.వాస్తవిక తలసరి ఆదాయం అంటే ఏమిటి?**

నిజ లేదా వాస్తవిక జాతీయదాయాన్ని జనాభాచే భాగించుట వల్ల నిజ తలసరి ఆదాయాన్ని తెలుసుకోగలం.

$$\textbf{వాస్తవిక తలసరి ఆదాయం} = \frac{\textbf{వాస్తవిక జాతీఆదాయం}}{\textbf{దేశ జనాభా}}$$

**4. సి.ఎస్.ఓ (C.S.O) ను విస్తరించండి. దాని బాధ్యత ఏమిటి?**

Central statistical organization (C.S.O) కేంద్ర గణాంక సంస్థ (CSO). ఇది 1951లో కేంద్ర ప్రభుత్వంచే స్థాపించబడినది. భారతదేశంలో జాతీయాదాయాన్ని లెక్కించే బాధ్యతను అప్పగించారు.

TSBIE

# Unit-8
# ఉద్యోగిత సిద్ధాంతాలు మరియు ప్రభుత్వవిత్తం

## Section-A (10 మార్కులు)

### 1. కీన్స్ ఉద్యోగితా సిద్ధాంతాన్ని వివరించండి.

సంప్రదాయ ఉద్యోగితా సిద్ధాంతం ప్రకారం ఆర్థిక వ్యవస్థలో ఎల్లప్పుడూ సంపూర్ణ ఉద్యోగిత ఉంటుంది. కాని జె.ఎం. కీన్స్ 20వ శతాబ్దపు ప్రముఖ బ్రిటీష్ ఆర్థికవేత్త ఈ వాదనతో ఏకీభవించలేదు. క్లీన్స్ ప్రకారం ఆర్థిక వ్యవస్థలో సాధారణంగా ఎల్లప్పుడు అల్ప ఉద్యోగితా సమతౌల్యం ఉంటుంది, సంపూర్ణోద్యోగిత అరుదైన స్థితి. 1936లో అతను ప్రచురించిన ప్రఖ్యాత గ్రంథం "The General Theory of Employment, Interest and Money" లో తన ఉద్యోగితా సిద్ధాంతాన్ని తెలిపాడు. ఇదే కీన్స్ ఉద్యోగితా సిద్ధాంతంగా ప్రాచుర్యంలోకి వచ్చింది.

కీన్స్ ప్రకారం నిరుద్యోగితకు ప్రధాన కారణం తగినంత పరిమాణంలో మొత్తం డిమాండు లేకపోవడం, కీన్స్ సమిష్టి డిమాండు, సమిష్టి సప్లయ్, సార్థక డిమాండ్ అనే భావనల ద్వారా తన సిద్ధాంతాన్ని అభివృద్ధిపరచాడు. సమిష్టి అంటే మొత్తం. కీన్స్ ఉద్యోగితా సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవాలంటే. ఈ భావనల అర్థాన్ని, ప్రాధాన్యతను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

**సమిష్టి సప్లయ్** : ఆర్థిక వ్యవస్థలో ఒక ఉద్యోగితా స్థాయి వద్ద ఉత్పత్తిదారులు అందరూ చేసిన అన్నీ వస్తువుల ఉత్పత్తిని సమిష్టి సప్లయ్ తెలుపుతుంది. ఉద్యమదారులు కనీసం పొందాలని ఆశించే మొత్తం ఆదాయాన్ని **"సమిష్టి సప్లయ్ ధర"** (aggregate supply price) అని అంటారు..

**సమిష్టి డిమాండు:** ఒక ఆర్థిక వ్యవస్థలో ఒక నిర్దేశిత ఉద్యోగితా స్థాయి వద్ద మొత్తం వస్తువులకు అనగా వినియోగ వస్తువులు, మూలధన వస్తువులకు ఉన్న మొత్తం డిమాండును తెలిపేది సమిష్టి డిమాండు. మొత్తం ఉత్పత్తిని కొనడానికి సమాజమంతా కొంత ఖర్చు చేయడానికి ఇష్టపడుతుందని ఉద్యమదారులు ఊహిస్తారు. ఈ ఊహించిన వ్యయాన్ని **సమిష్టి డిమాండ్ ధర** (Aggregate Demand Price, ADP) అంటాం. ఉద్యమదారుల దృష్టిలో ఇది ఊహించిన ఆదాయం.


**సార్థక డిమాండు (Effective Demand):** సమిష్టి డిమాండు, సమిష్టి సప్లయ్కి సమానమైన (AD=AS) బిందువు వద్ద సార్థక డిమాండు ఏర్పడుతుంది. ఇది ఆర్థిక వ్యవస్థలోని ఉద్యోగితను తెలియజేస్తుంది.

| ఉద్యోగితా స్థాయి (లక్షల్లో శ్రామికులు) | సమిష్టి సప్లయ్ ధర (కోట్ల రూపాయలు) | సమిష్టి డిమాండ్ ధర (కోట్ల రూపాయల్లో) | |
|---|---|---|---|
| 10 | 500 | 600 | |
| 11 | 550 | 625 | |
| 12 | 600 | 650 | |
| 13 | 650 | 675 | |
| 14 | 700 | 700 | AD=AS |
| 15 | 750 | 725 | |
| 16 | 800 | 750 | |

**సార్థక డిమాండు (Effective Demand) =సమిష్టి డిమాండు ధర (ADP) = సమిష్టి సప్లయి ధర (ASP)**

**14 లక్షలు సార్థక డిమాండు = 700 కోట్లు సమిష్టి డిమాండు ధర (ADP) = 700 కోట్లు సమిష్టి సప్లయి ధర (ASP)**

వివిధ ఉద్యోగితా స్థాయిల వద్ద సమిష్టి సప్లయి ధర మరియు సమిష్టి డిమాండ్ ధర వివరాలను పట్టిక సూచిస్తుంది. ప్రతి ఉద్యోగితా స్థాయి వద్ద సమిష్టి డిమాండు ధర (ADP), సమిష్టి సప్లయి ధరకు (ASP) సమానంగా లేదు. ఉద్యోగితా స్థాయి 14 లక్షల శ్రామికులుగా ఉన్నప్పుడు సమిష్టి సప్లయి ధర మరియు సమిష్టి డిమాండ్ ధర సమానంగా ఉన్నాయి. దీనిసే సార్థక డిమాండు గా చెప్పవచ్చు.




పటంలో బిందువు E వద్ద సమిష్టి డిమాండ్ ధర రేఖ (ADP), సమిష్టి సప్లయ్ ధర రేఖ (ASP) పరస్పరం ఖండించుకొన్నందు వల్ల బిందువు E. సమతౌల్యాన్ని తెలుపుతుంది. ఇక్కడ ఉద్యోగితా స్థాయి ON కు సమానం. కాని ON సంపూర్ణ ఉద్యోగిత కాదు. కారణం ఆర్థిక వ్యవస్థ నందు నిరుపయోగంగా ఉత్పత్తి కారకాలుండుట, కీన్స్ విశ్లేషణ

ప్రకారం ఇది అల్ప ఉద్యోగితా సమతౌల్యం. కీన్స్ ప్రకారం సంపూర్ణ ఉద్యోగిత ఏర్పడటానికి సమిష్టి డిమాండ్ రేఖ **AD1** నుంచి AD2 కు మారాలి. ఇది ప్రభుత్వ జోక్యం వల్ల సాధ్యపడుతుంది. ప్రవేటు ఉద్యమదారులు పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపనప్పుడు, ప్రభుత్వం వస్తుసేవలపై ఖర్చుచేయడంవల్ల ఇది సాధ్యమవుతుంది. ఈ పరిస్థితిలో $AD_1 = C+I$ ఉండగా $AD_2 = C+I+G$ అవుతుంది. సమిష్టి డిమాండు రేఖ AD1 నుంచి AD2 కు బదిలీ జరిగినప్పుడు నూతన సార్థక డిమాండ్ బిందువు E2, దగ్గర సంపూర్ణ ఉద్యోగిత $ON_F$ ఉండటాన్ని పటంలో చూడవచ్చు. E2 తదుపరి సమిష్టిడిమాండ్ నందు పెరుగుదల ద్రవ్యోల్బణానికి (సాధారణ ధరలస్థాయిలో పెరుగుదల) దారి తీస్తుంది. ఎందుకంటే వనరులన్ని సమర్థవంతంగా ఉపయోగింపబడ్డాయి. కాబట్టి సమిష్టి సప్లయ్ పెరుగుదలకు అవకాశం లేదు. అందుచేత E2 మరియు E3, మధ్య అంతరం (gap) ద్రవ్యోల్బణ విరామంగా వ్యవహరింపబడుతుంది.

## Section-B (5 మార్కులు)

### 1. 'సప్లయ్ తన డిమాండ్ను తానే సృష్టించుకుంటుంది' అను J.B. సే వ్యాఖ్యను వివరించండి.

'సే' మార్కెట్ల సూత్రం ఆధారంగా సంప్రదాయ ఉద్యోగితా సిద్ధాంతం అభివృద్ధి చేయబడింది. ఫ్రెంచ్ ఆర్థికవేత్త జె.బి. సే ప్రకారం "సప్లయ్ డిమాండును తనంతట తానే సృష్టించుకొంటుంది". ఆర్థిక వ్యవస్థలో అదనపు ఉత్పత్తి జరిగినప్పుడు, ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొన్న ఉత్పత్తి కారకాలు భాటకం, వేతనాలు, వడ్డీ, లాభాల రూపంలో ఆదాయాన్ని ఆర్జిస్తాయి. ఉత్పత్తి కారకాలు సంపాదించిన ఈ ఆదాయం, వారు చేసిన ఉత్పత్తి విలువకు సమానం. ఉత్పత్తి కారకాలు అవి సంపాదించిన ఆదాయాన్నంతా వినియోగ వస్తువులపై, మూలధన వస్తువులపై ఖర్చు చేస్తాయి. అందువల్ల అమ్మకం కాని ఉత్పత్తి ఉండటం అనే సమస్య ఉద్భవించదు. కాబట్టి ఆర్థిక వ్యవస్థలో మొత్తం ఉత్పత్తికి సమగ్ర డిమాండులో తగ్గుదల ఇంకో విధంగా చెప్పాలంటే నిరుద్యోగితకు దారితీసే సమస్య ఉత్పన్నం కాదు. ప్రభుత్వపరంగా ఎలాంటి జోక్యం లేకుండానే, మార్కెట్ యంత్రాంగం ద్వారా ఈ సర్దుబాటు స్వయంచాలకంగా జరుగుతుంది.

**జె.బి. సే. (J.B.Say) మార్కెట్ల సూత్రం ఈ కింద పేర్కొన్న ప్రమేయాలపై ఆధారపడినది.**

1.స్వేచ్ఛాపూరిత, పెట్టుబడి దారీ ఆర్థిక వ్యవస్థ ఉంటుంది.

2 ఆర్థిక వ్యవస్థలో పరిపూర్ణ పోటీ ఉంటుంది.

3. ఆర్థిక వ్యవస్థ పనితీరులో ప్రభుత్వ జోక్యం ఉండదు.

4.పొదుపులన్నీ స్వయం చాలకంగా పెట్టుబడిగా మారడం.

5. వడ్డీ సరళత్వం ఉంటుంది.

6. వేతనాల సరళత్వం ఉంటుంది.

TSBIE

**2. ప్రభుత్వ రాబడి మార్గాలేవి?**

ఆధునిక ప్రభుత్వాలు అనేక విధులను నిర్వహించాల్సి ఉంది. ప్రభుత్వాలకు అన్ని విధులను సమర్ధవంతంగా నిర్వహించుటకు భారీగా రాబడి అవసరం. వివిధ మార్గాలద్వారా ప్రభుత్వం పొందే రాబడిని ప్రభుత్వ రాబడి అంటాం. ప్రభుత్వ రాబడిని ప్రధానంగా **(1) పన్నుల ద్వారా రాబడి, (2) పన్నేతర రాబడి** అని రెండుగా వర్గీకరించవచ్చు.

**1. పన్ను రాబడి :** ప్రభుత్వం ప్రజల నుండి పన్నుల రూపంలో పొందిన రాబడి పన్నురాబడి. స్థూలంగా పన్నులను రెండు రకాలుగా విభజించవచ్చును. **అవి : (a) ప్రత్యక్షపన్నులు, (b) పరోక్ష పన్నులు.**

**(1) ప్రత్యక్ష పన్నులు :** వ్యక్తులు, కంపెనీలపై ఆదాయం, వ్యయం ఆధారంగా విధించబడే పన్నులు. ఉదా: వ్యక్తిగత ఆదాయపన్ను.

**(ii) పరోక్ష పన్నులు :** వస్తువు, సేవలపై విధించే పన్నులు ఉదా: ఎక్సైజ్ డ్యూటీ, కస్టమ్స్ డ్యూటీ, సేవాపన్ను. భారతదేశంలో అనేక పరోక్ష పన్నుల స్థానంలో వస్తువులు, సేవలపై పన్ను (Goods and Services Tax GST)

**2. పన్నేతర రాబడులు** : ప్రభుత్వానికి పన్నులు కాకుండా ఇతర మార్గాల ద్వారా లభించే ఆదాయాలను 'పన్నేతర రాబడులు' అంటారు.

**పన్నేతర రాబడుల ఆధారాలను కింది విధంగా పేర్కొనవచ్చు:**

**ఎ) పాలనా రాబడులు** కొన్ని పాలనా సంబంధిత సేవలను అందించడం వల్ల ఇలాంటి రాబడి ప్రభుత్వానికి లభిస్తుంది. ఉదా : లైసెన్స్ ఫీజు, ట్యూషన్ ఫీజు, పెనాల్టీలు, ప్రత్యేక విధింపులు మున్నగునవి.

**బి) వాణిజ్య రాబదులు**: ఆధునిక ప్రభుత్వాలు కొన్ని వస్తువుల ఉత్పత్తికి, సేవలను అందించుటకు ప్రభుత్వరంగ సంస్థలను ఏర్పరుస్తాయి. వస్తువులు, సేవలు ధరకు వినిమయం చేయబడును. ఉదా : ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, (IOC), భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (BSNL), భారత్ హెవీ ఎలక్ట్రికల్స్, రైల్వేలు, స్టేట్ రోడ్డు రవాణా కార్పోరేషన్లు, ఎయిర్ ఇండియా మొదలైనవి.

**సి) రుణాలు, అడ్వాన్సు్ల పన్నులు.**

**డి) గ్రాంట్స్ ఇస్ఎయిడ్**: తిరిగి చెల్లించే నిబంధన లేకుండా పొందేవి గ్రాంటులు. గ్రాంట్లు రెండు రకాలు. (i) సాధారణ గ్రాంట్లు (ii) ప్రత్యేక గ్రాంట్లు

**3. ప్రభుత్వ వ్యయంలోని వివిధ అంశాలను పేర్కొనండి.**

ఆధునిక ప్రభుత్వాలు వివిధ విధుల నిర్వహణ నిమిత్తం ద్రవ్యం ఖర్చు చేస్తాయి. వివిధ ఆర్థిక కార్యకలాపాలకు ప్రభుత్వ వ్యయం చేసిన మొత్తం ప్రభుత్వ వ్యయం అనబడుతుంది. సాధారణంగా కింది అంశాలపై ప్రభుత్వాలు ఖర్చు చేస్తుంటాయి.

(1) దేశ రక్షణ,

(ii) అంతర్గత భద్రత (పోలీస్),

(iii) ఆర్థిక సేవలు (వ్యవసాయం, పరిశ్రమ, విద్యుచ్ఛక్తి, రవాణా, సమాచారం, సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం మొదలైనవి.) (iv) సాంఘిక సేవలు (విద్య, ఆరోగ్యం, ప్రసారం మొదలైనవి),

(V) ఇతర సాధారణ సేవలు (రాష్ట్ర విభాగాలు, పన్ను వసూలు, విదేశీ వ్యవహారాలు మొదలైనవి),

(vi) పింఛన్లు,

(vii) సబ్సిడీలు,

(viii) రాష్ట్ర ప్రభుత్వాలకు గ్రాంట్స్,

(ix) విదేశీ ప్రభుత్వాలకు గ్రాంటులు (33)

(x) రాష్ట్ర ప్రభుత్వాలకు రుణాలు,

(Xi) ప్రభుత్వ సంస్థలకు రుణాలు,

(XII) విదేశీ ప్రభుత్వాలకు రుణాలు,

(xiii) రుణాలు తిరిగి చెల్లించుట,

(Xiv) ప్రకృతి వైపరీత్యాలు

**4. ఆర్థిక సంఘం మరియు దాని విధులపైన ఒక వ్యాఖ్య రాయండి.**

మన దేశంలో 1951లో ఆర్థిక సంఘం ఆవిర్భవించింది. రాజ్యాంగంలోని 280వ ఆర్టికల్ ప్రకారం భారత రాష్ట్రపతి దీన్ని ఏర్పాటు చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక సంబంధాలను సరిగ్గా నిర్వచించడానికి దీనిని ఏర్పాటు చేసారు. రాజ్యాంగం ప్రకారం ప్రతీ 5 సంవత్సరాలకొకసారి ఒక చైర్మన్, ఒక సెక్రటరీ, నలుగురు ఇతర సభ్యులతో కూడుకున్న ఆర్థిక సంఘాన్ని నియమిస్తారు. ఇప్పటివరకు 15 ఆర్థిక సంఘాలు నియమింపబడ్డాయి.

TSBIE

**ఆర్థిక సంఘం ప్రధాన విధులు కింద పేర్కొన్న విధంగా ఉన్నాయి.**

1. పన్నుల ద్వారా సమీకరించిన నికర రాబడిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పన్నులలో వాటి సంబంధిత తోడ్పాటులను బట్టి పంపిణీ చేయడం.

2. వివిధ రాష్ట్రాలకు పంపిణీ చేయవలసిన గ్రాంట్ల రూపంలో సహాయానికి, గ్రాంట్ల పరిమాణానికి సంబంధించిన సిఫారసులు చేయడం.

3. గ్రామ పంచాయితీలకు, మున్సిపాలిటీలకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు 'సమీకృత నిధి' (consolidated fund) నుంచి పంపిణీ చేసే వనరుల పెంపుదలకు సంబంధించిన అంశాల్లో రాష్ట్రపతికి సలహాలనివ్వడం.

## Section-C (2 మార్కులు)

**1. సార్థక డిమాండ్ అంటే ఏమిటి?**

సమిష్టి డిమాండు, సమిష్టి సప్లయ్కి సమానమైన (Aggregate Demand=Aaggregate Supply) బిందువు వద్ద సార్థక డిమాండు ఏర్పడుతుంది. ఇది ఆర్థిక వ్యవస్థలోని ఉద్యోగితను తెలియజేస్తుంది.

| |
|---|
| **సార్థక డిమాండు (Effective Demand) =సమిష్టి డిమాండు ధర (ADP) = సమిష్టి సప్లయి ధర (ASP)** |

**2. వేతన కోత విధానాన్ని నీవేట్లు గ్రహించితివి?**

నిరుద్యోగితను తగ్గించడానికి వేతనంలో కోత విధించితే నిరుపయోగ శ్రామికులకు ఉపాధి కల్పించవచ్చు అనే భావనను సంప్రదాయ ఆర్థిక వేత్త AC పిగూ ప్రతిపాదించాడు.

**3. ప్రభుత్వరుణం అంటే ఏమిటి?**

వివిధ రకాల కార్యకలాపాలపై పెరుగుతున్న ప్రభుత్వ వ్యయం ప్రభుత్వ రాబడిని మించి ఉంటే ప్రభుత్వ రుణం ఏర్పడుతుంది . ప్రభుత్వ రుణాలను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి:

1. అంతర్గత రుణం.

ii. బహిర్గత రుణం.

**4. బడ్జెట్ అంటే ఏమిటి?**

ఒక ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వానికి చెందిన అంచనావేసిన ఆదాయ వ్యయాల పట్టికనే 'బడ్జెట్'గా పేర్కొనవచ్చు. బడ్జెట్ను ప్రభుత్వం రాబోయే ఆర్థిక సంవత్సరంలో రాబడి అంచనాలు, చేపట్టబోయే వివిధ ఆర్థిక, సంక్షేమ కార్యక్రమాలపై వెచ్చించబోయే వ్యయాల వివరాలతో చట్టసభ ఆమోదానికి ఆర్థిక మంత్రి ద్వారా సమర్పిస్తుంది.

**5. GST గురించి క్లుప్తంగా రాయండి.**

భారతదేశంలో అనేక పరోక్ష పన్నుల స్థానంలో **వస్తువులు, సేవలపై పన్ను (Goods and Services Tax GST)** ప్రవేశపెట్టబడినది. ఈ చట్టం జూలై 1, 2017 నుంచి అమలులోకి వచ్చింది.

TSBIE

## Unit-9
## ద్రవ్యం, బాంకింగ్, ద్రవ్యోల్బణం
## Section-B (5మార్కులు)

### 1. వస్తు మార్పిడి విధానం అంటే ఏమిటి ? అందులో గల ఇబ్బందులేమిటి ?

వస్తు మార్పిడి విధానంలో ద్రవ్యం ఉపయోగించకుండా ఒక వస్తువుకు బదులు మరొక వస్తువును మారకం చేరుకొనేవారు. అంటే వస్తువులను వస్తువులతో కొనడం. ఉదాహరణకు, వరి పండించే వ్యక్తి వస్త్రాలు చేసే వ్యక్తికి వరిని ఇచ్చి వస్త్రాన్ని పొందేవాడు. అందుచేత ఇలాంటి మార్పిడి విధానం పలు రకాలైన సమస్యలను ఏర్పరచినది.

**వస్తు మార్పిడి విధానంలోని సమస్యలు:**

**(i) కోరికల పరస్పర సమన్వయ లోపం:** వస్తు మార్పిడి విధానం సాఫీగా జరగాలంటే కొనుగోలుదారు మరియు అమ్మకందారు కోరికలలో సమన్వయం కుదరాలి. ఉదాహరణకు ఒక అమ్మకందారుడు ఒక మేకను కల్గి ఉండి, దానిని బియ్యానికి వినిమయం చేయాలనుకుంటాడు. అదే సమయంలో కొనుగోలుదారుడు బియ్యాన్ని కలిగి ఉండడంతోపాటు బియ్యంను మేకతో వినిమయంనకు సంసిద్ధంగా ఉండాలి.

**(ii) విలువను నిల్వ చేయడంలో ఇబ్బంది**: కొన్ని రకాల వస్తువులు నశ్వర  వస్తువులు. కొద్దికాలానికే ఇవి నశించిపోతాయి. ఇటువంటి వస్తువుల విలువను సహజ రూపంలో నిల్వచేయలేము.

**(iii) వస్తువులు అవిభాజ్యత**:  పరిమాణం, విలువ ఆధారంగా ఒక వస్తువును చిన్న చిన్న భాగాలుగా విభజించడం, ఒక యూనిట్ లేదా చాలా యూనిట్లను మరొక వస్తువుతో మారకం చేయడం అవసరం. కాని అన్ని వస్తువుల విభజనకు వీలుపడదు.

**(iv) విలువను నిర్ణయించే కొలమానం లేకపోవడం**: వస్తు మార్పిడి విధానంలో వస్తువుల విలువలను కచ్చితంగా కొలిచే కొలమానం లేదు. వస్తువుల విలువలను ఇతర వస్తువుల విలువలలో నిర్ణయించుటకు వీలయిన సందర్భంనందే మార్పిడి సాధ్యమవుతుంది.

**(v) వాయిదా చెల్లింపులలో ఇబ్బంది** : వస్తుమార్పిడి పద్ధతిలో ప్రస్తుత వ్యవహారాలకు భవిష్యత్ చెల్లింపులు సాధ్యంకావు. ఎందుకంటే భవిష్యత్ వినిమయంలో ఇబ్బందులు ఏర్పడతాయి. ఉదాహరణకు, మేక ప్రస్తుత విలువ ఆధారంగా ఒక మేక ఇదులుగా నిర్ణీత పరిమాణంలో బియ్యంను భవిష్యత్లో ఇవ్వడానికి అంగీకారం కుదిరితే, భవిష్యత్లో మేక విలువ తగ్గవచ్చు లేదా పెరగవచ్చు.

### 2. ద్రవ్యం ప్రాథమిక, ద్వితీయ విధులను వివరించండి.

ద్రవ్యం అనేక ముఖ్య విధులను నిర్వర్తిస్తుంది. ద్రవ్యం నిర్వహించే విధులను ఈ విధంగా వర్గీకరించవచ్చు.

(1) ప్రాథమిక విధులు (ii) ద్వితీయ విధులు (iii) అనుషంగిన విధులు, (IV) నిశ్చల, చలనాత్మక విధులు.

**(1). ప్రాథమిక విధులు (Primary Functions): ఇవి రెండు రకాలు :**

**(i) వినిమయ మాధ్యమం (Medium of Exchange):** ద్రవ్యం వినిమయ మాధ్యమంగా వ్యవహరిస్తుంది. ద్రవ్యం వినిమయ మాధ్యమంగా పని చేయడంవల్ల అమ్మకాలు, కొనుగోళ్ళు డిమాండ్ల మధ్య సమన్వయం లేకుండానే జరుగుతాయి. ఏ వస్తువునైనా ద్రవ్యంతో మార్పిడి చేసుకోవచ్చు. ద్రవ్యమాధ్యమం వల్ల ప్రజలు వస్తు సేవలను మార్పిడి చేసుకోవచ్చు.

**(i) విలువ కొలమానం (Measure of Value):** ద్రవ్యం వస్తు సేవల విలువ కొలమానంగా పనిచేస్తుంది. ద్రవ్యం కొనుగోలు, అమ్మకం వ్యవహారాలను సులభతరం చేసింది. వస్తు సేవల విలువలను ద్రవ్య యూనిట్ల రూపంలో కొలవవచ్చు. దీనినే ధర అంటాం.

**(2). ద్వితీయ విధులు (Secondary Functions): ద్రవ్యం దిగువ వివరించిన మూడు ద్వితీయ విధులను నిర్వహిస్తుంది.**

**(ii) విలువ నిక్షేపం (Store of Value):** వస్తు సేవల విలువను ద్రవ్యరూపంలో నిల్వ చేయవచ్చును. కొన్ని వస్తువులు సశ్వరమైనవి. వాటి విలువను ద్రవ్యరూపంలో నిల్వచేయవచ్చును. లేనట్లయితే ఆ వస్తువులు నశించడంతో, వాటి విలువ కూడా శాశ్వతంగా అంతరిస్తుంది. మన్నికగల వస్తువుల విషయంలో కూడా వాటి విలువ కొంత కాలం తరవాత తగ్గిపోవచ్చును. కాని వాటిని ద్రవ్యంతో మార్పిడి చేసుకుంటే, వాటి విలువ పతనం కాకుండా ద్రవ్యరూపంలో నిల్వ చేసుకోవచ్చు.

**(iv) వాయిదా చెల్లింపులు (Standard of Deferred payments) :** ద్రవ్యం వాయిదా చెల్లింపుల ప్రమాణంగా వ్యవహరిస్తుంది. ఆధునిక ఆర్థికవ్యవస్థలలో అధికంగా వ్యాపారవ్యవహారాలు పరపతి ప్రాతిపదికపై కొనసాగుతాయి. ఒక వినియోగదారుడుగాని లేదా వ్యాపారస్తుడుగాని ప్రస్తుతం ఒక వస్తువునుకొని దానికి భవిష్యత్తులో ద్రవ్యం చెల్లిస్తారు. ఎందుకంటే భవిష్యత్ చెల్లింపులను ద్రవ్యరూపంలో తెలుపుతాం. అదే విధంగా ఒక వ్యక్తి కొంత ద్రవ్యాన్ని ప్రస్తుతం రుణంగా తీసికొని భవిష్యత్లో దానిని తిరిగి చెల్లించవచ్చు.

**(V) ద్రవ్యం బదిలీ (Transfer of Money):** ద్రవ్యంను ఏ సమయంలోనైనా, ఏ ప్రదేశం నుండైనా, ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి బదిలీ చేయవచ్చు.

**3. వాణిజ్య బాంకులు సేకరించే వివిధ రకాల డిపాజిట్లను వివరించండి.**

ఒక ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య వ్యవస్థలో వాణిజ్య బాంకులు ప్రముఖ పాత్రను పోషిస్తాయి. అవి నిర్వర్తించే వైవిధ్యమైన విధులను దిగువ చర్చించడం జరిగింది.

**1. డిపాజిట్ల స్వీకరణ: ప్రజల వద్ద నుంచి డిపాజిట్లు స్వీకరించడం వాణిజ్య బాంకుల ప్రాథమిక విధులలో ఒకటి. బాంకులు స్వీకరించే డిపాజిట్లు ఈ కింద తెలిపిన రూపంలో ఉంటాయి.**

**(a) పొదుపు (Saving) డిపాజిట్లు:** ఇవి ప్రజలలో పొదుపు అలవాటును ప్రోత్సహిస్తాయి. ఈ పొదుపులు చిన్న వ్యాపారస్థులు, ఉద్యోగులు, వివిధ రకాల వృత్తులు చేపట్టే వారికి కింది, మధ్య తరగతి ఆదాయ వర్గాలకు అనువుగా ఉంటాయి. ఈ డిపాజిట్లపై తక్కువ వడ్డీరేటును చెల్లిస్తారు. ఈ ఖాతాలో ఉన్న డబ్బును ఖాతాదారు ఎప్పుడైనా తిరిగి తీసుకోవచ్చు. అయితే బాంకులు తిరిగి తీసుకొనే సంఖ్యను, మొత్తలను క్రమబద్ధీకరించవచ్చు.

**(b) కరెంట్ డిపాజిట్లు:** ఈ డిపాజిట్లు, వ్యాపారస్థులకు, ప్రభుత్వ సంస్థలకు, ఉమ్మడి వ్యాపార సంస్థలకు ఈ విధమైన అకౌంట్ల సౌకర్యంగా ఉంటాయి. డబ్బును తిరిగి తీసుకునే సంఖ్యపై ఎలాంటి పరిమితులు ఉండవు. ఈ డిపాజిట్లపై బాంకులు ఎలాంటి వడ్డీని చెల్లించవు. ఈ అకౌంట్లను నిర్వహించినందుకు బాంకులు డిపాజిట్ దారుల నుంచి సేవల ఛార్జీలు వసూలు చేస్తాయి.

**(C) కాల పరిమితి డిపాజిట్లు (Term Deposits):** ఒక నిర్ణీత కాలానికి డబ్బుని డిపాజిట్ చేయడం జరుగుతుంది. అందువల్ల వీటిని కాల పరిమితి లేదా ఫిక్స్ డిపాజిట్లు అంటారు. కాల పరిమితి తరవాతనే ఖాతాదారుకు ఈ మొత్తం చెల్లించబడుతుంది. ఈ డిపాజిట్లకు అధిక వడ్డీ ఉంటుంది.

**(D) రికరింగ్ (Recurring) డిపాజిట్లు:** చిన్న మొత్తాలు డిపాజిట్ చేసే వారికి ఇవి సౌకర్యంగా ఉంటాయి. ఒక సంవత్సరం అంతకంటే ఎక్కువ సంవత్సరాల కాల పరిమితికి స్థిర మొత్తాలలో డిపాజిట్ చేయబడును. ఈ డిపాజిట్లకు పొదుపు డిపాట్లకంటే అధిక కాల పరిమితి డిపాట్లకంటే తక్కువ వడ్డీ ఉంటుంది.

**4. కేంద్ర బాంకు విధులలో ఏవైనా మూడు ప్రధాన సాధారణ విధులను పేర్కొనండి.**

భారతదేశ కేంద్ర బాంకు 'రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా'. 1935 ఏప్రిల్ 1వ తేదీన ఇది ఏర్పడింది. 1949లో భారత ప్రభుత్వంచే RBI జాతీయం చేయబడింది. ఇది దేశ బాంకింగ్ వ్యవస్థలోని కార్యకలాపాలను నియంత్రిస్తుంది. క్రమబద్ధీకరిస్తుంది. పర్యవేక్షిస్తుంది.

**కేంద్ర బాంకు ముఖ్యమైన విధులు:**

**1.కరెన్సీ నోట్ల జారీ (Note Issue):** దేశంలో కరెన్సీ నోట్లు జారీ చేయటం రిజర్వు బాంకు గుత్తాధిపత్యపు అధికారం. RBI లోని ప్రత్యేక జారీ డిపార్ట్మెంట్ ద్వారా నోట్లను జారీ చేయడం జరుగుతుంది. ప్రస్తుతం 2000, 500, 200, 100, 50, 2010. రూపాయల కరెన్సీ నోట్లను రిజర్వు బాలకు జారీ చేస్తుంది. ఒక రూపాయి ని భారత ప్రభుత్వ ఆర్థిక, మంత్రిత్వ శాఖ జారీ చేస్తుంది. RBI చలామణిలో ఉంచుతుంది.

**2. ప్రభుత్వ బాంకరు (Banker to the Government) :** భారతీయ రిజర్వు బాంకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతినిధిగా, సలహాదారుగా వ్యవహరిస్తుంది. ప్రభుత్వం తరఫున ద్రవ్యాన్ని స్వీకరిస్తుంది. చెల్లింపులు చేస్తుంది. ప్రభుత్వం కొత్త రుణాలు పొందడానికి, ప్రభుత్వ రుణ నిర్వహణకు ఇది సహాయపడుతుంది. రిజర్వుబాంకు అన్ని ఆర్థిక వ్యవహారాలలో ప్రభుత్వాలకు సలహాదారుగా వ్యవహరిస్తుంది.

TSBIE

**3. బాంకులకు లకు బాంకు (Banker's Bank) :** RBI ప్రభుత్వానికి మాత్రమేకాక బాంకులకు కూడా బాంకు పనిచేస్తుంది. 1934 బాంకింగ్ రెగ్యులేషన్ చట్టం ప్రకారం అన్నీ షెడ్యూల్డ్ బాంకులు అవి సేకరించే మొత్తం డిపాజిట్లలో కొంత భాగంను నగదు నిలవలుగా RBI దగ్గర ఉంచాలి. ఈ నిష్పత్తిని నగదు నిలువల నిష్పత్తి అంటారు. వాణిజ్య బ్రాంకులకు కష్టకాలంలో రిజర్వు బ్యాంకు విత్త సహాయాన్ని అందిస్తుంది. వివిధ వాణిజ్య బాంకుల మధ్య ఖాతాల పరిష్కారానికి రిజర్వుబాలకు క్లియరింగ్ హౌస్ గా వ్యవహరిస్తుంది.

**4. అంతిమ రుణదాత (Lender of Last Resort) :** అత్యవసర పరిస్థితులలో వాణిజ్య బాంకులకు వాటి సెక్యూరిటీల ఆధారంగా రుణ సౌకర్యం కల్పించి రిజర్వు బాలకు "అంతిమ రుణదాత' గా వ్యవహరిస్తుంది.

**5. ద్రవ్యోల్బణాన్ని నిర్వచించి దానిలోని రకాలను వివరించండి.**

నిర్విరామంగా, నిలకడగా సాధారణ ధరల స్థాయిలోని పెరుగుదలను ద్రవ్యోల్బణం అని చెప్పవచ్చు. ద్రవ్యోల్బణ రేటు, ద్రవ్యోల్బణ కారణాల ఆధారంగా ద్రవ్యోల్బణం వివిధ రకాలుగా విభజింపబడింది.

**A. ద్రవ్యోల్బణ రేటు ఆధారంగా ద్రవ్యోల్బణం 4 రకాలుగా విభజించడం జరిగింది.**

**(1) పాకే ద్రవ్యోల్బణం' (Creeping Inflation):** ధరలలో పెరుగుదల నిదానంగా, స్వల్పంగా ఉన్నప్పుడు, అది పాకుతున్న ద్రవ్యోల్బణంగా పిలువబడుతుంది. ఇలాంటి పరిస్థితులలో ఆర్థిక వ్యవస్థలో అన్ని రంగాలు అభివృద్ధి చెందడానికి ప్రేరణ కలుగుతుంది. ధరల స్థాయిలో సంవత్సరానికి 0 (శూన్యం) నుంచి 2 శాతం వరకు పెరుగుదల ఉంటుంది.

**(2) "నడిచే ద్రవ్యోల్బణం' (Walking Inflation):** ద్రవ్యోల్బణంలో ఇది రెండవ దశ. ద్రవ్యోల్బణం రేటు సంవత్సరానికి 2% నుంచి 4% వరకు ఉంటుంది. ఈ దశ కూడా ఆర్థిక వ్యవస్థ పురోగతికి సహాయపడుతుంది.

**(3) 'పరుగెత్తే ద్రవ్యోల్బణ' (Running Inflation):** ద్రవ్యోల్బణం రేటు సంవత్సరాని 4 నుంచి 10% వరకు, ఉన్నప్పుడు దానిని పరుగెత్తే ద్రవ్యోల్బణం అంటారు. దీనిని నియంత్రించాల్సిన అవసరం ఉంది.

**(4) 'దుమికే' (Galloping) లేదా 'అతి తీవ్ర ద్రవ్యోల్బణం' (Hyper Inflation)** : ద్రవ్యోల్బణం రేటు పది శాతానికి(10%) మించి ఉంటే దానిని దుమికే ద్రవ్యోల్బణం లేదా అతి తీవ్ర ద్రవ్యోల్బణం అంటాం. ఇది ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది.

**B. ద్రవ్యోల్బణ కారణాల ప్రకారం** : దీనిని అనుసరించి ద్రవ్యోల్బణాన్ని రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి :

**1. డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం:** వస్తువుల సమిష్టి సప్లయ్ కంటే సమిష్టి డిమాండు పెరిగిన కారణంగా ఏర్పడే ద్రవ్యోల్బణాన్ని 'డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం' (Demand Pull Inflation) అంటారు.

**2. వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణం** : ఉత్పత్తికి అయ్యే వ్యయం పెరగడంవల్ల వస్తువుల ధరలు పెరుగుతాయి. ఉత్పత్తి వ్యయం పెరిగి ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడితే దానిని 'వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణం' (Cost - Push Inflation) అంటారు.

TSBIE

## Section-C (2 మార్కులు)

**1 వస్తు మార్పిడి పద్ధతి అంటే ఏమిటి?**

వస్తు మార్పిడి విధానంలో ద్రవ్యం ఉపయోగించకుండా ఒక వస్తువుకు బదులు మరొక వస్తువును మారకం చేరుకొనేవారు. ఉదాహరణకు, వరి పండించే వ్యక్తి వస్త్రాలు చేసే వ్యక్తికి వరిని ఇచ్చి వస్త్రాన్ని పొందేవాడు.

**2. కాగితపు ద్రవ్యం అంటే ఏమిటి?**

కాగితపు ద్రవ్యం కాగితంతో రూపొందింపబడుతుంది. భారతదేశంలో రూ॥ 2000, 500, 200, 100, 50, 20, 10 రూపాయల నోట్లను కాగితంపై RBI ద్వారా ముద్రిస్తారు, కాగితపు ద్రవ్యం రెండు రకాలు. (1) పరివర్తనీయ కాగితపు ద్రవ్యం, (2) అపరివర్తనీయ కాగితపు ద్రవ్యం.

**3. చిల్లర ద్రవ్యం అంటే ఏమిటి?**

చిల్లర ద్రవ్యం ముఖ విలువ దాని అంతర్గత విలువ కంటే అధికంగా ఉంటుంది. ఉదా॥ 1,2,5 రూపాయల నాణెములు మున్నగునవి.

**4. పరపతి సృష్టిని వివరించండి.**

వాణిజ్య బాంకులు పరిపతిని సృష్టిస్తాయి. ప్రజల నుంచి పొందిన ప్రాథమిక డిపాజిట్ల నుంచి కొంత మొత్తాన్ని ఖాతాదారులకు రుణాలు లేదా అడ్వాన్సులు ఇవ్వడం జరుగును. వాణిజ్య బాంకు ఖాతాదారునికి రుణం మంజూరు చేసినప్పుడు నగదు చెల్లించకుండానే డిపాజిట్ ఖాతాలో రుణ మొత్తాన్ని జమ చేస్తుంది. అంటే ద్వితీయ డిపాజిట్లకు, దారి తీస్తుంది.

**5. నెట్ బాంకింగ్ అంటే ఏమిటి? దీని ప్రయోజనాలను వివరించండి.**

దీనినే అంతర్జాల బాంకింగ్ లేదా ఆన్లైన్ బాంకింగ్ అంటారు. ఇది అంతర్జాలం ఆధారంగా బాంకింగ్ వ్యవహారాలు నిర్వర్తించే ప్రక్రియ.

**ప్రయోజనాలు :**

1.రోజులోని 24 గంటలు, వారంలోని 7 రోజులు బాంకింగ్ సేవలు లభిస్తాయి.

2.అంతర్జాల సౌకర్యం ఉండే కంప్యూటర్ ఉంటే చాలు, ఎక్కడి నుంచి అయినా ఖాతాను నిర్వహించవచ్చు.

3. సురక్షితంగా భద్రతతో కూడిన ఆర్థిక లావాదేవీల నిర్వహణకు సౌకర్యం ఏర్పడుతుంది.

**6. కేంద్ర బాంకు ప్రధాన ఉద్దేశ్యాలను గురించి రాయండి.**

భారతదేశ కేంద్ర బాంకు 'రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా'. 1935 ఏప్రిల్ 1వ తేదీన ఇది ఏర్పడింది. 1949లో భారత ప్రభుత్వంచే RBI జాతీయం చేయబడింది. ఇది దేశ బాంకింగ్ వ్యవస్థలోని కార్యకలాపాలను నియంత్రిస్తుంది. క్రమబద్ధీకరిస్తుంది. పర్యవేక్షిస్తుంది.

**7. బాంకర్లకు బాంకుగా ఏ బాంకు పిలువబడుతుంది? ఎందుకు?**

'రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా' (RBI) ను బాంకులకు కూడా బాంకు పిలుస్తారు. యెందుకంటే వాణిజ్య బ్రాంకులకు కష్టకాలంలో రిజర్వు బ్యాంకు విత్త సహాయాన్ని అందిస్తుంది. వివిధ వాణిజ్య బాంకుల మధ్య ఖాతాల పరిష్కారానికి రిజర్వుబాలకు క్లియరింగ్ హౌస్ గా వ్యవహరిస్తుంది.

**8. కరెన్సీ అంటే ఏమిటి?**

కేంద్ర ప్రభుత్వం, కేంద్ర బాంకులచే ముద్రించబడి ఆర్థిక వ్యవస్థలో చలామణిలోకి వచ్చిన నాణాలు, పేపరు నోట్లను ''కరెన్సీ' అంటారు. ద్రవ్యంలో కరెన్సీ ఒక భాగం. డిమాండ్, టైమ్ డిపాజిట్లు కూడా ద్రవ్యంలో ఉంటాయి.

**9. క్లియరింగ్ హౌస్ అంటే ఏమిటి?**

కొనుగోలు వ్యవహారాలు జరిగినప్పుడు బాంకు ఖాతాదార్లు చెక్కుల ద్వారా చెల్లింపులు చేస్తుంటారు. చెక్కులు ఏ బాంకు పేరున జారీ అయినా సొమ్ము వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుంది. దీని కోసం రిజర్వుబాంకు వివిధ ప్రాంతాలలో క్లియరింగ్ హౌస్లు నిర్వహిస్తుంది. రిజర్వుబాంకు వద్ద అన్ని బాంకులు ఖాతాలు కలిగి ఉంటాయి. కాబట్టి ఆ ఖాతాల మధ్య సర్దుబాట్లను చేస్తుంది.

TSBIE

## Unit-10
## అర్థశాస్త్రంలో ప్రాథమిక గణాంకశాస్త్ర భావనలు
## Section-B (5మార్కులు)

**1. గణాంకశాస్త్రం అంటే ఏమిటి? అర్థశాస్త్రంతో దానికి గల సంబంధాన్ని వివరించండి.**

స్టాటిస్టిక్స్ అనే పదానికి 'గణాంకశాస్త్ర' మని అర్థం. దత్తాంశాన్ని సేకరించడానికి, సమర్పించడానికి, విశ్లేషణ చేయడానికి, విపులీకరించడానికి ఉపయోగించే పద్ధతులను, సూత్రాలను 'గణాంకశాస్త్రం' అంటారు.

**అర్థశాస్త్రంతో గణాంకశాస్త్రం కు గల సంబందం:**

గణాంకశాస్త్రానికి **అర్థశాస్త్రంతో** సన్నిహిత సంబంధముంది. 19వ శతాబ్దం నుంచి అర్థశాస్త్రంతో ఈ గణాంకశాస్త్రం చాలా సాన్నిహిత్యం పెంపొందించుకొంది. 1690లో సర్ విలియమ్ పెట్టి రచించిన 'రాజకీయ గణితం' అనే గ్రంథంలో ఈ శాస్త్రాల సంబంధం గురించి చర్చ ప్రారంభమైనప్పటికీ చాలా కాలం ఈ సంబంధం వృద్ధి చెందలేదు. అయితే కాలక్రమేణ ఆర్థిక విషయాల పరిశీలనకు, అర్థశాస్త్రాన్ని అర్థం చేసుకోవడానికి గణాంకశాస్త్ర పరిజ్ఞానం అవసరమని జె.ఎస్. మిల్, జీవాన్స్, కీన్స్ లాంటి ఆర్థికవేత్తలు పేర్కొన్నారు.

1. ఆర్థిక సమస్యలను అర్థం చేసుకోవడానికి, ఆర్థిక విధానాల రూపకల్పనకు గణాంక పద్ధతులు అమూల్యమైన రీతిలో ఉపకరిస్తాయి.
2. ఆర్థిక సమస్యలను సంఖ్యాత్మకంగా వివరించడానికి వీలవుతుంది. ఉదాహరణకు, పేదరికం, నిరుద్యోగిత.
3. ధరల్లో పెరుగుదల, వ్యాపార స్థాయి, తయారీ రంగం, గనులు, వ్యవసాయ రంగం వంటి వాటి వివరాలను సంఖ్యాత్మకంగా వివరించవచ్చు.
4. ఆర్థిక భావనల సమీక్షకు కూడా గణాంకశాస్త్ర విశ్లేషణ ఎంతగానో ఉపయోగపడుతుంది.
5. ఆర్థిక సమస్యల వివరణలో గణాంకశాస్త్రం ప్రాధాన్యతా క్రమంలో విస్తరించడంవల్ల అర్థశాస్త్ర అధ్యయనంలో 'ఎకనామెట్రిక్స్' (econometrics) అనే కొత్త శాఖ అభివృద్ధి చేయబడింది.

**2. ఆదర్శ లేదా నుంచి సగటుకు ఉండవలసిన లక్షణాలను తెల్పండి?**

**ఆదర్శ లేదా మంచి సగటుకు ఉండవలసిన లక్షణాలు**

1.మంచి సగటు నిర్దిష్టంగా నిర్వచింపబడి ఉండాలి అంటే ఎవ్వరు తెలిపినా ఒకే అర్థం కలిగి ఉండాలి.

2.దత్తాంశంలోని మొత్తం అంశాలకు ప్రాతినిధ్యం వహించాలి.

3. బీజగణిత విశ్లేషణకు అనువుగా ఉండాలి.

TSBIE

4. దత్తాంశంలోని ఒకే ఒక అంశం లేదా కొన్ని అంశాలవల్ల ప్రభావితం కాకూడదు. అధిక విలువలు కలిగిన అంశాలు సగటును ప్రభావితం చేస్తే, ఆ సగటు శ్రేణిలో గల అన్ని అంశాలకు ప్రాతినిధ్యం వహించదు.

5. మంచి సగటు లెక్కించడానికి సులభంగా ఉండి, సామాన్య మానవునికి కూడా సులభంగా అర్థమయ్యేట్లు ఉండాలి. దాని గణనకు క్లిష్టమైన గణిత ప్రక్రియలు అధిక మొత్తంలో ఉంటే అది సులభంగా అర్థం కాదు, అందువల్ల దాని ఉపయోగిత పరిమితంగా ఉంటుంది.

6. ప్రతిచయ స్థిరత్వం కలిగి ఉండాలి. అంటే ప్రతిచయన మార్పులకు సగటు ప్రభావితం కాకూడదు. ఒకే జనాభా నుంచి తీసుకున్న వేరు వేరు ప్రతి చయనాల సగటులలో పెద్దగా తేడా లేకుండా పరస్పరం దగ్గరగా ఉండాలి.

## Section-C (2 మార్కులు)

**1. చిత్రపటాల ఉపయోగాలు ఏమిటి?**

**చిత్రపటాల ద్వారా దత్తాంశ విశ్లేషణవల్ల కలిగే ప్రధాన ప్రయోజనాలు కింద తెలిపిన విధంగా ఉంటాయి.**

1.ఆకర్షణీయంగా, ఆసక్తిదాయకంగా ఉంటాయి.

2. ప్రత్యేక గణితశాస్త్ర (mathematical) పరిజ్ఞానం అవసరం లేదు.

3. దత్తాంశ సమర్పణ తేలిక.


4. పోల్చడం తేలిక.

5. జ్ఞాపకశక్తిని పెంపొందిస్తాయి.

6. తక్కువ సమయంలో ఎక్కువ విషయాలను తెలియజేస్తాయి.

**2. పై (Pie) చిత్రం అంటే ఏమిటి?**

అంశపు మొత్తం అంశాల ఆధారంగా వృత్త కేంద్రం నుండి వృత్తపరిధి వరకు సరళరేఖలు గీసి వృత్తాన్ని విభజించడాన్ని 'పై' (pie) చిత్రం అంటారు.




TSBIE

**3. కింద విలువలకు మధ్యగతాన్ని కనుగొనండి.**

**5,7, 7, 8, 9, 10, 12, 15, 21**

మధ్యగతం **(**Median) = $\left[\frac{N+1}{2}\right]$ వ అంశం

N=9

$N=\frac{9+1}{2}$

$N=\frac{10}{2}$ = 5 వ సంఖ్య = కాబట్టి 9 మధ్యగతం

**4. బాహుళకం భావన గురించి తెలపండి.**

ఒక విభాజనంలో ఒక అంశం విలువ తరచూ ఎక్కువ పర్యాయాలు వినిపించడాన్ని బహుళకం తెలుపుతుంది. శ్రేణులలో ఉన్న అంశాలలో ఏ విలువ అతి తరచుగా వస్తుందో ఆ విలువను, బహుళకంగా నిర్వచించవచ్చు.

**5. ఈ కింది దత్తాంశానికి బాహుళకం విలువను కనుగొనండి.**

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| **వేతనాలు** | **380** | **430** | **480** | **480** | **480** | **480** | **520** | **590** | **600** | **600** |

శ్రేణులలో ఉన్న అంశాలలో ఏ విలువ అతి తరచుగా వస్తుందో ఆ విలువను, బహుళకంగా నిర్వచించవచ్చు. పై దత్తాంశంలో రూ॥ 480 వేతనం ఎక్కువ పర్యాయాలు కనిపిస్తున్నది. కాబట్టి **బహుళకం (Z) = 480.**

## <u>ముఖ్య గమనిక (Important note)</u>

ఈ క్రింది ప్రశ్నలు వంద శాతం సిలబస్ నుండి తొలగించబడినవి. అనగా ఇవి 30% తీసివేసిన సిలబస్ లో వున్నాయి . మొదటి సంవసరం విద్యార్థులు బోర్డు పరీక్షకు వీటిని చదవవలసిన అవసరం లేదు.

**Unit 3, Section B**

4. డిమాండ్ వ్యాకోచత్వం అంటే ఏమిటి?

**Unit 5, Section C**

3. ద్విదాధిపత్యం అంటే ఏమిటి?
5. అమ్మకం వ్యయాలు అంటే ఏమిటి?

**Unit8. section B**

1. 'సప్లయ్ తన డిమాండ్ను తానే సృష్టించుకుంటుంది' అను J.B. సే వ్యాఖ్యను వివరించండి.

**Unit9. Section-B**

5. ద్రవ్యోల్బణాన్ని నిర్వచించి దానిలోని రకాలను వివరించండి

**Unit 10,Section-C**

1. చిత్రపటాల ఉపయోగాలు ఏమిటి?
2. పై (Pie) చిత్రం అంటే ఏమిటి?

TSBIE